సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com /leaderramanamurthy/
www.twitter.com /leaderramanamurthy/

శుక్రవారం • 23 మార్చి 2018 । సంపుటి : 20 సంచిక : 235 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

నిర్లక్ష్యం సరే... అపచారం
మాటేమిటి ?





అందరి నోళ్ళూ ఎందుకు మూత పడ్డాయి
దెబ్బతిన్న భక్తుల మనోభావాలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సింహాచలం గర్భగుడిలో జరిగిన అపచారాన్ని ఎట్టకేలకు 'నిర్లక్ష్యం'గా మార్చేశారు. అక్కడ ఏమీ జరగరానిది జరగలేదంటూ ఇ.వో. రామచంద్రమోహన్ కథ నడిపించి తూతూ మంత్రం చదివేశారు. అసలు 'నిర్లక్ష్యం' అంటే అర్థం ఏమిటో ఈ దేవాలయ మేధావులు సెలవిస్తే బాగుండేది. ఎక్కడైనా నిర్లక్ష్యం జరిగితే దానివల్ల జరిగే ప్రతిచర్య ఏమిటి? అన్న దానికి ఇప్పటికీ సమాధానం రాలేదు. ఏ దేవాలయంలో ఏ చిన్న సంఘటన జరిగినా టీవీ ఛానళ్ళ ముందు కూర్చొని పెద్ద అరిష్టం జరిగిపోయిందని గొంతు చించుకునే పీఠాధిపతులు, మఠాదిపతులు సింహాచలం విషయంలో మాత్రం మౌనం దాల్చారు. కొంత మంది పీఠాధిపతుల చేత ఎండోమెంటు కమిషనర్‌కు టెలిఫోన్లు చేయించి ఇదేమీ అపచారం కాదమ్మా! నిర్లక్ష్యం అంతే అని అనిపించేశారట కూడా. అపచారానికి కారకుడైన ఆలయ ఇన్‌ఛార్జి ప్రధాన పురోహితుడ్ని రక్షించడానికి ఇ.వో. రామచంద్రమోహన్ రకరకాల అవతరాలు ఎత్తి కథ నడిపించారు. చివరకు ఇది నిర్లక్ష్యం, అపచారం కాదాని వారికి వారే తేల్చేసి అపచారం కథకు ముగింపు ఇచ్చేశారు. అయితే నిర్లక్ష్యం వల్ల జరిగింది అపచారం కాకపోతే మరేమిటి? నిర్లక్ష్యం అని ఒప్పుకుంటున్న ఆధ్యాత్మిక మేధావులు నిర్లక్ష్యం వల్ల జరిగిన అపచారం గురించి ఎందుకు మాట్లాడ్డంలేదు. ఇన్‌ఛార్జి ప్రధాన పురోహితుడు గొడవర్తి శ్రీనివాసాచార్యుల్ని ఆ పదవి నుంచి తప్పించినంత మాత్రాన్న జరిగిన అపచారం సమసిపోదు. గర్భగుడిలోకి అనధికారికంగా ప్రవేశించిన మహిళ ఎవరు? ఆ మహిళను ఎవరు తీసుకువచ్చారు? వంటి విషయాలకు ఇ.వో. రామచంద్రమోహన్ సమాధానం చెప్పితీరాలి. ఇది ఇ.వో. ఇంట్లో సమస్య కాదు, ఎవరికీ చెప్పకుండా దాచేయడానికి. ఇది అశేష భక్తజనం కొలిచే సింహాద్రి అప్పన్న గర్భగుడిలో జరిగిన సంఘటన. భక్తుల మిగతా 2లో ▶

ఇదీ.. మన స్మార్ట్‌సిటీలో ఒక వింత



ఫోటో : జి. తిరుపతిరావు


విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : భారత రాజ్యాంగాన్ని అందించి పీడిత జనం కళ్ళల్లో వెలుగులు నింపాలని జీవితాన్ని దారపోసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వీధి దీపాలు కాంతిలో చదువు సాగించారు. అయితే స్వాతంత్ర్యం వచ్చి 71 ఏళ్ళు అయినా దళితుల, పీడిత వర్గాల ప్రజల జీవన విధానంలో ఏమాత్రం మార్పు వచ్చినట్టు కన బడదు. అందుకు ఉదాహరణ ఇక్కడి శ్రీకన్య థియేటర్ సమీపంలోని ఇందిరానగర్ కాలనీ. మాట్లాడితే స్మార్ట్‌సిటీగా చెప్పబడే విశాఖలోని ఈ కాలనీలో దాదాపు 75 కుటుంబాలున్నాయి. ఇందులో 17 మంది విద్యార్థినీ విద్యార్థులు 10వ తరగతి పరీక్ష రాస్తున్నారు. నగరంలో విద్యుత్ సరఫరా లేని ఏకైక కాలనీ ఇందిరానగర్ కాలనీ అంటే అతిశయోక్తి కాదు. కొండల కోనల్లో వున్న మారుమూల ఇళ్ళల్లో కూడా విద్యుత్ కాంతులు వెదజల్లుతున్న ఈ రోజుల్లో కూడా నగరం నడిబొడ్డులో వున్న ఈ కాలనీలో విద్యుత్ లేకుండా గుడ్డి దీపాల్లోనే కాలం వెలిబుస్తున్నారు. ఇక్కడి 17 మంది విద్యార్థులు మరుసటిరోజు జరిగే పరీక్షకోసం ఎలా సోలార్ దీపం గుడ్డి కాంతిలో ఎలా చదువుకుంటున్నారో చూస్తే మనం ఎక్కడ వున్నాం? అన్న విషయం గుర్తుకు వస్తుంది. రోజు వారీ దినచర్యకు ఇక్కడ కిరోసిన్ దీపాలే గతి. అయితే కిరోసిన్ దొరక్కపోవడంతో డీజిల్ కొను క్కుని దీపాలు వెలిగించుకొని జీవితాన్ని గడిపేస్తు న్నారు.

బ్రహ్మోస్ క్షిపణి ప్రయోగం
విజయవంతం



దిల్లీ: సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ప్రయోగం విజయవంతమైంది. రాజస్థాన్‌లోని పోఖ్రాన్ టెస్ట్ రేంజ్ నుంచి ఈరోజు ఉదయం బ్రహ్మోస్‌ను విజయవంతంగా మిగతా 2లో ▶

మూడు పార్టీలు టీడీపీను
టార్గెట్ చేస్తున్నాయి



రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

ఎంపీలతో టెలీ కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రిచంద్రబాబు

అమరావతి : రాష్ట్రంలో మూడు పార్టీలు కలిసి తనపై ముప్పేట దాడి చేస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అయినాసరే రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని వెనుకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటామని తెలిపారు. పార్లమెంటు, మిగతా 2లో ▶

ఐదో రోజు అదే రభస

పార్లమెంటు ఉభయసభలు వాయిదా



దిల్లీ: పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. లోక్‌సభ నిర్వహణ తీరు మారడం లేదు. రోజు మాదిరిగానే లోక్‌సభ ప్రారంభం కాగానే నిమిషాల వ్యవధిలోనే వాయిదా పడింది. గంట తర్వాత తిరిగి ప్రారంభమైన సభలో అన్నాడీఎంకే, తెరాస సభ్యులు ఆందోళన కొనసాగించారు. తెదేపా, వైకాపా ఇచ్చిన అవిశ్వాస తీర్మానాలపై చర్చకు సహకరించాలని స్పీకర్ కోరినా వారు వినిపించుకోలేదు. ఆ మిగతా 2లో ▶

మరో రూ.6,000 కోట్లు...

ఇండియన్ టెక్నోమాక్
కుంభకోణం

సిమ్లా : సుమారు రూ. 6,000 కోట్లు మోసం కేసులో పవొంట సాహిబ్ ప్రాంతంలోని ఇండియన్ టెక్నో మాక్ కంపెనీ డైరెక్టర్‌ను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఐఎస్ ఆఫీసర్ ఎమ్.ఎల్. శర్మ కుమారుడు, కంపెనీ డైరెక్టర్ అయిన వినరు కుమార్ మిగతా 2లో ▶

ఏసీబీకి పట్టుబడ్డ వీఆర్వో 7లో

ఎండల నుంచి
పోలీసులకు రక్షణ

సిబ్బందికి హ్యాట్స్, చలువ కళ్ళద్దాలు పంపిణీ



విజయనగరం, న్యూస్‌లీడర్: విజయనగరం పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుళ్ళకు జిల్లా ఎస్పీ జి. పాలరాజు ఎస్పీ బంగ్లా కూడలిలో గురువారం హ్యాట్స్, చలువ మిగతా 2లో ▶

ఏపీలో జాతీయ రహదారుల దిగ్బంధం



నిరసనలు, ఆందోళనలు, ర్యాలీలతో స్తంభించిన రాకపోకలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం 'ప్రత్యేక హోదా సాధన సమితి' గురువారం జాతీయ రహదారుల దిగ్బంధం చేపట్టింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ నిరసన మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగింది. రాష్ట్రవ్యాప్తంగా జాతీయ రహదారుల్ని దిగ్బంధించి నిరసన తెలుపుతున్నారు. తెదేపాతో పాటు, వైకాపా, జనసేన, కాంగ్రెస్, వామపక్షాలు ఈ కార్యక్రమానికి మద్దతు ప్రకటించాయి. విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ విశాఖలో అఖిలపక్ష నాయకులు జాతీయ రహదారిని దిగ్బంధించారు. మద్దిలపాలెం జంక్షన్‌లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ మిగతా 2లో ▶

జగమేమాయ!



మున్సిపల్ కుళాయిని నమ్ముకోకమ్మా.. నాలా అయిపోతావ్..

మరో బ్యూటీ పార్క్

- ముడసర్లోవ ఉద్యానవనానికి మహార్దశ
- రూ.30 కోట్లతో 20 ఎకరాల్లో అభివృద్ధి
- అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం
- ఏడాదిన్నర వ్యవధిలో అందుబాటులోకి



విశాఖపట్నం,న్యూస్ లీడర్ : శతాబ్దాల చరిత్ర కలిగిన ముడసర్లోవ ఉద్యాన వనానికి మహార్ధశ పట్టింది. స్మార్ సిటీ మహా విశాఖనగర పాలక సంస్థ పరిధిలో బీఆర్‌టీఎస్ రహదారికి ఆనుకొని వున్న ఈ పార్కు ఇప్పటికే చక్కనైన ఆదరణ పొందుతోంది. చుట్టూ చెట్లు ప్రశాంత వాతావరణం నడుమ ఒక వైపు ముడసర్లోవ జలాశయం సోయగాలతో 20 ఎకరాలు విస్తీర్ణంలో వున్న ఈ పార్కు పర్యాటకులకు, నగరవాసులకు ఎంతో ఆహ్లాదాన్ని నింపుతోంది. 1902 వ సంవత్సరంలో ఏర్పాటుచేసిన ఈ పార్కుకు పర్యాటకుల సంఖ్య గణనీయంగానే వున్నా, తగిన నిధులు లేక అభివృద్ధికి నోచుకోలేదు. అయితే స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందుతున్న మహానగరం ప్రముఖ పర్యాటక కేంద్రంగా కూడా వుండడంతో ఇక్కడ పర్యాటకులను మరింత ఆకర్షించేందుకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను పర్యాటకశాఖ, జీవీఎంసీ, వుడా ఎవరి స్థాయిలో వారు చర్యలు చేపడుతునే వున్నారు. ఈ నేపథ్యంలో మిగతా 7లో ▶

ఢిల్లీలో భారీ భూకంపం..
నాసా హెచ్చరిక!

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో ఏ చిన్న సంఘటన జరిగిన అది దేశం మొత్తం మీద ప్రభావం చూపుతుంది. అదే భూకంపం లాంటి ప్రకృతి విపత్తులు ఢిల్లీలో సంభవిస్తే జరిగే నష్టాన్ని అంచనా కూడా వేయలేము. ఒకవేళ భూకంపం లాంటివి సంభవిస్తాయని ముందే తెలిస్తే దేశం అంతటా ఎంతటి భయాందోళనలు కల్గుతాయో మనం ఊహించగలం. ఇంతకు ఇప్పుడు ఈ అంశం ఎందుకు ప్రస్తావనకు వచ్చిందంటే ఏప్రిల్ 7 నుంచి 15లోపు ఢిల్లీలో ఒక తీవ్రమైన భూకంపం రానుంది. రిక్టారు స్కేలు మీద దాని తీవ్రత 9.1–9.2గా నమోదు కానుంది. లక్షల మంది ప్రాణాలు కొల్పోనున్నారని, దీనికి సంబంధించి అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ(నాసా) నుంచి హెచ్చరికలు కూడా వచ్చాయనే మెసేజ్ గత కొన్ని రోజులుగా వాట్సాప్‌లో చక్కర్లు కొడుతుంది. గురుగ్రామ్‌లో సంభవించబోయే ఈ భూకంపం ప్రపంచంలో అత్యధిక ప్రాణ, ఆస్తి నష్టాన్ని కలిగించిన వాటిలో రెండవది కానుంది. భారతదేశంలోని రాజస్థాన్, మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

విశాఖపట్నం | శుక్రవారం 23-3-2018

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

ఏపీలో జాతీయ రహదారుల దిగ్బంధం

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టారు. కేంద్రం ఇప్పటికైనా విభజన హామీలు నెరవేర్చకపోతే ఇది ప్రజా ఉద్యమంగా మారుతుందని నేతలు హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు జిల్లా తడ వరకు ఉన్న 16వ నంబర్ జాతీయ రహదారిని దిగ్బంధం చేశారు. జాతీయ రహదారులపై వాహనాలను ఎక్కడికక్కడ అడ్డుకుని నిరసన తెలిపారు. అటు అనంతపురం-బెంగళూరు జాతీయ రహదారిపైనా ఆందోళనకారులు రాస్తారోకో చేపట్టి వాహనాలను అడ్డుకున్నారు. దీంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. కృష్ణాజిల్లా నందిగామలో ప్రత్యేకహోదా కల్పించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిని దిగ్భందం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోదీకి వ్యతిరరేకంగా డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ప్రత్యేకహోదా ఆంధ్రప్రదేశ్‌కు సంజీవని లాంటిదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి గత నాలుగేళ్లుగా ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు. దీంతో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఏపి ప్రత్యేక హోదా కల్పించాలంటూ తెదేపా శ్రేణులు విజయవాడలో ఆందోళన నిర్వహించాయి. చెన్నై-కలకత్తా జాతీయ రహదారిపై రామవరప్పాడు కూడలి వద్ద ధర్నా చేపట్టారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని నేతలు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి, మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రత్యేక హోదా సాధించే వరకు తెలుగుదేశం పార్టీ ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేలా తమ నిరసనలు ఉంటాయని స్పష్టం చేశారు.

నిర్లక్ష్యం సరే అపచారం సంగతేమిటి?

(మొదటిపేజీ తరువాయి)

మనోభావాలను దెబ్బతీసే అధికారం ఏ అధికారికీ లేదు. జరిగిన సంఘటనపై సమగ్రమైన వివరణ ఇచ్చి తీరాల్సిందే. జనవరి ఒకటవ తేదీన విజయవాడ దుర్గ గుడిలో జరిగిన అపచారంపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించి వెనువెంటనే ఇ.వో.ని తొలగించి భక్తుల మనోభావాలను కాపాడింది. అదే సమయంలో సింహాచలం దేవస్థానం గర్భగుడి లో జరిగిన అపచారం పై ఎందుకు స్పందించడం లేదు. ఈ విషయంలో ఎవరెవర్ని 'మేనేజ్' చేసి ప్రభుత్వం నోరు మూయించారు? నిర్లక్ష్యం అని ఒప్పుకున్న అధికారులు నిర్లక్ష్యం వల్ల జరిగిన అపచారం గురించి ఎందుకు మాట్లాడ్డం లేదన్న విషయంపై ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడంలేదు. దీనిపై ఎండోమెంట్ కమిషనర్ ఎందుకు మాట్లాడ్డం లేదు? ఆలయ ప్రతిష్టను దిగజారుస్తున్న ఇక్కడి అధికారుల మీద ఈగ వాలకుండా ఎండోమెంటు కమిషనర్ ఎందుకు కాపాడుతున్నారు? ఇవన్నీ భక్తుల మదిలో వున్న ప్రశ్నలు. వీటికి సమాధానం వచ్చి తీరాల్సిందే!

బ్రహ్మోస్ క్షిపణి ప్రయోగం విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

ప్రయోగించారు. భారత రక్షణ పరిశోధన అభివృద్ధ సంస్థ (డీఆర్డీఓ), బ్రహ్మోస్ శాస్త్రవేత్తలు, భారత సైన్యం ఆధ్వర్యంలో క్షిపణిని పరిశీలించారు. ఈ ప్రయోగంలో క్షిపణి నిర్దేశిత లక్ష్యాన్ని చాలా కచ్చితత్వంతో చేరుకుందని అధికారులు వెల్లడించారు. బ్రహ్మోస్‌ను గత ఏడాది నవంబరులో సుఖోయ్ యుద్ధ విమానం నుంచి విజయవంతంగా ప్రయోగించారు. ప్రపంచంలో అత్యంత వేగవంతమైన సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి ఇది. దీని బరువు దాదాపు 2.5టన్నులు, పొడవు 8.4మీటర్లు. ఇది సుమారు 200 నుంచి 300 కేజీల బరువైన వార్‌హెడ్‌ను మోసుకుపోగలదు. దీనిని భూమి, ఆకాశం, సముద్రం నుంచి కూడా ప్రయోగించవచ్చు. బ్రహ్మోస్‌ను డీఆర్డీఓ, రష్యాకు చెందిన రాకెట్ డిజైన్ బ్యూరో సంస్థ సంయుక్తంగా తయారు చేశాయి. ఈ క్షిపణిని 2006లో భారత సైన్యంలో ప్రవేశపెట్టారు. ఆర్మీ, వాయు సేన, నౌకాదళం దీనిని ఉపయోగించుకుంటున్నాయి.

కుంభకోణం

(మొదటిపేజీ తరువాయి)

శర్మను పోలీసులు కోర్టులో హాజరు పరచగా, కోర్టు అతనికి ఈనెల 24 వరకు సిఐడి కస్టడీని విధించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంస్థ 2014, మార్చ్‌లో కార్య కలాపాల్ని రహస్యంగా మూసివేసిందని, అధికారులు పవొంట సాహిబ్‌లోని జగత్పూర్ గ్రామంలోని సిబ్బందికి వేతనాలు చెల్లించలేదని, అలాగే ఆదాయపుపన్ను, సేల్స్ టాక్స్, విద్యుత్ ఛార్జీల్ని చెల్లించ లేదని పేర్కొన్నారు. నాలుగేళ్లుగా హిమాచల్ ప్రదేశ్‌లో ఈ కంపెనీపై దర్యాప్తు చేయగా రాష్ట్రంలో అతిపెద్ద ఆర్థికమో సాలలో ఒకటిగా బయటపడిందని అధికారులు పేర్కొన్నారు. ఈ కంపెనీ ఎండి రమేష్ శర్మ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నామని చెప్పారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణం వెలుగులోకొచ్చిన అనంతరం ఇది కూడా బయటపడిందన్నారు. రాకేష్ శర్మతో పాటు ముగ్గురు డైరెక్టర్లు వినరుకుమార్ శర్మ, రంగనాథన్ శ్రీనివాసన్, అశ్వని కుమార్ లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

నాసా హెచ్చరిక!

(మొదటిపేజీ తరువాయి)

హర్యానా, పంజాబ్, జమ్ముకాశ్మీర్, తమిళనాడు, బిహార్ రాష్ట్రాలు భూకంప ప్రభావానికి గురికానున్నాయి. పాకిస్థాన్‌లో కూడా భూకంపం రానున్నట్లు అక్కడ దీని తీవ్రత 4-4.2 వరకు నమోదు కానున్నట్లు ఈ సందేశ సారాంశం. ఢిల్లీలో ఉంటున్న మీ స్నేహితులకు, బంధువులకు ఈ విషయాన్ని వెంటనే తెలియజేయండి. వారిని ఒక వారం పాటు ఢిల్లీని వదిలి వేరే ప్రాంతానికి వెళ్లమని చెప్పండి. ప్రభుత్వం తొందరలోనే దీని మీద స్పందించి తగిన చర్యలు తీసుకుంటుంది. ఇంకా ఎక్కువ సమాచారం కావాలంటే నాసాఅలర్ట్.కామ్‌లో చూడండి అని ఉంది. అంటే నిజంగానే ఢిల్లీలో భూకంపం రానుందా... అంటే అదేమి లేదు. ఇది ఒక ఫేక్ మెసేజ్. మెసేజ్‌లో చాలా స్పెల్లింగ్ మిస్టేక్‌లు ఉండటమే కాక ఒక ముఖ్యమైన ప్రాథమిక అంశాన్నే అది మర్చిపోయింది.

ఎండల నుంచి పోలీసులకు రక్షణ

(మొదటిపేజీ తరువాయి)

కళ్ళద్దాలు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసారు. ఈ వేసవిలో ఎండ వేడిని తట్టుకుంటూ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ విధులు నిర్వహించేందుకు చాలా కష్టతరంగా ఉన్నందున, వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు,, హోంగార్డులకు ఎండ వేడిని తట్టుకొనేందుకు ప్రత్యేకంగా రూపొందించిన కాటన్ హ్యాట్స్‌ను, చలువ కళ్ళద్దాలు పంపిణీ చేసినట్టు జిల్లా ఎస్పీ జి. పాలరాజు తెలిపారు. ట్రాఫిక్ విధులు నిర్వహించే ప్రతీ పోలీసు సిబ్బంది వేసవి కాలమంతా మజ్జిగ ప్యాకెట్లను అందజేసే విధంగా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లల్లో పనిచేసే సివిల్ పోలీసులందరికీ వేసవి నుండి ఉపశమనం పొందేందుకు ఇదే తరహా హ్యాట్స్‌ను అందజేయనున్నట్లుగా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్పీ ఎల్. రాజేశ్వరరావు, సిఐ బి.లలిత, ఎస్ఐలు వాసుదేవరావు, సాగం బాబు, పరంజ్యోతి, ట్రాఫిక్ పోలీసులు, హోంగార్డులు పాల్గొన్నారు.

ఐదో రోజు అదే రభస

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంతకుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్ని అంశాలపైనా చర్చకు సిద్ధంగా ఉందని ప్రక టించారు. బ్యాంకింగ్ సిఆ అన్ని అంశాలపై చర్చ చేపడతామని ఆందోళన విరమించాలని కోరారు. అయినప్పటికీ సభలో గందరగోళం తగ్గకపోవడంతో స్పీకర్ సుమిత్రా మహాజన్ సభను రేపటికి వాయిదా వేశారు. అటు రాజ్యసభలోనూ ఆందోళనలు కొనసాగాయి. ఏపీ ప్రత్యేక హోదా ప్రత్యేక హోదా కల్పించాలంటూ తెలుగుదేశం సభ్యులు, కావేరీ అంశంపై అన్నాడీఎంకే సభ్యులు ఛైర్మన్ వెల్‌లోకి వచ్చి ఆందోళన చేపట్టారు. దీంతో రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యానాయుడు సభను రేపటికి వాయిదా వేశారు.

ఎస్.ఎల్. నెం. 235/2016/సీ.స | జిల్లా కలెక్టర్‌వారి కార్యాలయము
తేది : 18-02-2018 | విశాఖపట్నం

పత్రికా ప్రకటన

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీమతి కవితా కృష్ణవేణి భర్త లక్ష్మీనారాయణ ఈ క్రింద పట్టికలో తెలిపిన స్థలమునకు "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

గ్రామము పేరు	సర్వే నంబరు	విస్తీర్ణము
రేసపువానిపాలెం	21/5A	192.75 (చ.మీటర్లు)

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" (NOC) మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయం, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

సం/- జి.శ్రీజన, జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటెంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్ విభాగము, విశాఖపట్నం

మూడు పార్టీలు టీడీపీను టార్గెట్ చేస్తున్నాయి

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపీలు, వ్యూహ కమిటీ సభ్యులతో గురువారం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్లమెంటులో అవిశ్వాసం చేపట్టకుండా కేంద్రం పదేపదే వాయిదాలు వేస్తోందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగానే వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కేంద్రం వైఖరి గత కొంతకాలంగా భిన్నంగా ఉందని.. ఆంధ్రప్రదేశ్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తోందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి న్యాయం చేయాలన్న ఉద్దేశం వారికి ఏ కోశానా లేదని అన్నారు. గతంలో ప్రత్యేక ఆర్థిక సహాయానికి ఎందుకు ఒప్పుకున్నామో.. ఇప్పుడెందుకు హోదా కావాలని అడుగుతున్నామనే విషయాన్ని ప్రజలకు వివరించాలని నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఎవరికీ హోదా ఇవ్వమంటేనే అప్పుడు ఆర్థిక సహాయానికి అంగీకరించామని..., ఆ తరువాత కేంద్రం మాట తప్పిందని అన్నారు. హోదా ఉన్న రాష్ట్రాలకు 90:10 కింద నిధులు, ప్రోత్సాహకాలు కొనసాగిస్తోందని... ఆయా రాష్ట్రాలకు ఇచ్చేటట్లయితే మనకూ అదే పేరుతో ఇవ్వాలని కోరుతున్నమ న్నారు. మన వాదనలో హేతుబద్ధత గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. కేంద్రం చేస్తున్న అన్యాయంపై ప్రజల్లో పూర్తి అవగాహన ఉందని...., అందుకే తెదేపాకు మద్దతుగా అన్నివర్గాల ప్రజలు ఉన్నారని సీఎం పేర్కొన్నారు. తొలి ఏడాది నుంచే గొడవలు పెట్టుకుంటే రాష్ట్రం దెబ్బతింటుందనే... ఇన్నాళ్లూ ఎదురుచూశామని తెలిపారు. రాష్ట్రానికి నిధులివ్వాలని కోరితే నాపై కేంద్రం ఎదురుదాడి చేయిస్తోందని, ఇది సుదీర్ఘ పోరాటమని అభిప్రాయపడ్డారు. ప్రజలే మనకు కొండంత అండ అని ధీమా వ్యక్తం చేశారు. తనను, లోకేశ్‌ను, మంత్రులను, టిడిపి టార్గెట్ చేస్తున్నారని, కక్ష సాధింపు చర్యలు ఇంకా పెరుగుతాయని పేర్కొన్నారు. అన్నింటికీ అందరూ సిద్ధంగా ఉండాలని, ప్రజలను చైతన్యపరచాలని నేతలకు సూచించారు. మూడు పార్టీల పెడధోరణి పరాకాష్టకు చేరిందని.. తన ఇమేజి దెబ్బతీయడమే కాక తెదేపాపై బురద జల్లడం ఆ పార్టీల ఉమ్మడి అజెండా అని తెలిపారు, మూడు పార్టీల మహా కుట్రపైనే ప్రతి గ్రామంలో చర్చ జరుగుతోందన్నారు. హోదా మినహా మిగిలిన 19అంశాలు, ఆరు హామీల గురించి వైకాపా నోరుతెరవడం లేదని మండిప డ్డారు. దేశ చరిత్రలో తెదేపా మినహా ఏ ప్రాంతీ యపార్టీ జాతీయంగా కీలకపాత్ర పోషించలేదని, అదే ఇప్పుడు ఆ పార్టీలకు కంటగింపు అయ్యిం దని దుయ్యబట్టారు. అందుకే తెదేపాను బలహీన పరచాలని చూస్తున్నారని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ మొదట్లో దేశం అంతా ఏకఛత్రాధిపత్యంగా ఏలిందని, తరువాత జనతా, నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్, ఎన్డీఏలు వచ్చాయని చంద్రబాబు గుర్తుచేశారు. 404 ఎంపీలతో గెలిచిన రాజీవ్ గాంధీ 5ఏళ్లలోనే బలహీనపడ్డారని... ప్రజలిచ్చిన ఆధిక్యతను ఆయన నిలబెట్టుకోలేకపోయారని చెప్పారు. ఇప్పుడు భాజపాకు పూర్తి ఆధిక్యత వచ్చిందని, ఆధిక్యత నిలబెట్టుకోవడం, దీర్ఘకాలం ప్రజామోదం పొందడం అందరికీ సాధ్యం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలకు ఎవరి వైఖరి వారికి ఉంటుందని, అందరినీ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని నేతలకు తెలిపారు. ఏ పార్టీతో మనకు శత్రుత్వం లేదని... రాష్ట్రానికి న్యాయం జరిగేలా సహకరించాలనే అడుగుతున్నామని స్పష్టం చేశారు. ఎంపీలు ఇంకా ఉధృతంగా పోరాడాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని, పార్లమెంటు వాయిదా వేస్తే ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు, విద్యార్థులకు పరీక్షల సమయం కావున వారికి ఎటువంటి ఇబ్బందులు కలిగించవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతలకు స్పష్టం చేశారు.

ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్‌పై ఫిర్యాదు

సినీ పరిశ్రమపై ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ అనవసర ఆరోపణలు చేశారంటూ ఎంపీ మురళి మోహన్ ఈ సందర్భంగా చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. రాజేంద్ర ప్రసాద్ చేసిన వ్యాఖ్యల వల్ల పార్టీకి చెడ్డపేరు వస్తుందని సీఎంకు తెలిపారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ
విశాఖపట్నం
శుక్రవారం 23-3-2018

వినియోగదారుల సంఘాల సమాఖ్య నూతన కార్యవర్గం

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: వినియోగదారుల సంఘాల సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక వివరాలను విడుదల చేశారు. గురువారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన సభ్యులకు నియామక ఉత్తర్వులను అందజేసారు. ఈ సందర్భంగా జాతీయ వినియోగదారుల మండలి అధ్యక్షులు మండవ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ మట్టి సత్యనారాయణను అధ్యక్షుడు గా, రెడ్డి సత్యనారాయణ ను కార్యదర్శి గా, మండి నాగేశ్వరరావును కోశాధికారి గా, రోలు గుంట రాజా మూర్తిని ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు.

ప్రత్యేక హోదా సెగ

- జాతీయ రహదారి దిగ్బంధించిన జేఏసీ నేతలు
- ఆంధ్రా ద్రోహులు బీజేపీ, టీడీపీలు
- అఖిల పక్ష నేతలు

దాబాగార్డెన్స్, ఎన్ఏడీ జంక్షన్ : న్యూస్‌లీడర్: రాష్ట్రవిభజన హామీలు, ప్రత్యేక హోదా, రైల్వేజోన్ అమలు చేయాలని కోరుతూ వివిధ రాజకీయ పార్టీల నేతలు మద్దిలపాలెం జాతీయ రహదారి నిర్బంధించారు. ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు, చలసాని శ్రీనివాస్, కొణతాల రామకృష్ణ, వైసీపీ, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, జనసేన, ఆంధ్రచైతన్య పార్టీ, డివైఎఫ్ఐ నేతలు రోడ్లపై బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అన్ని రాజకీయపార్టీలు జెండాలు వదిలి ఒకే ఎజెండాతో ప్రజాపోరాటాన్ని తీసుకువెళ్లినే రాష్ట్రప్రయోజనాలు రాబోట్టుకోగలుగుతారు. ఎన్డీఏ నుండి బయటకు వచ్చి అధికార, ప్రతిపక్షపార్టీలు రాజీనామాలు చేసి అవిశ్వాసం పెట్టడం సంతోషదాయకమే అయినప్పటికీ, రాజకీయ లబ్దికోసం కాకుండా రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అన్ని పార్టీలు కలిసి పోరాటం చేస్తేనే ప్రజలు కూడా సమ్మతిస్తారని అన్నారు. రాష్ట్రాన్ని నట్టేట ముంచిన బీజేపీతో ఏ ఒక్కపార్టీ కూడా కలవకుండా ఏకాకిని చేయాలని కోరారు. చలసాని శ్రీనివాసు మాట్లాడుతూ నిజాయితీ వుంటే అఖిలపక్షాలతో కలిసి రావాలన్నారు. ఆంధ్రా ద్రోహులుగా మిగులుతారా, ఆంధ్రా అభివృద్ధికి తోడ్పడతారా? అని కేంద్రాన్ని ప్రశ్నించారు. జాతీ ఒక్కటిగా పోరాడి సాధించుకోవడానికి సిద్ధంగా వున్నామని అన్నారు. వైసీపీ నాయకులు తైనాల విజయ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన ఇచ్చిన హామీలు ఐదు బడ్జెట్‌లు గడిచాయి, దాదాపు నాలుగేళ్ళు పూర్తిఅయ్యాయని, కాని రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. విశాఖకు రైల్వేజోన్ ఇవ్వటానికి అన్ని అర్హతలు వున్నప్పటికీ కేంద్రం ఇస్తాం..ఇస్తాంమంటూ దగా చేయడం దారుణమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన మోసాలకు భారీ మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. జనసేనా జిల్లా కోఆర్డినేటర్ శివప్రసాద్ మాట్లాడుతూ ఖచ్చితంగా ప్రత్యేక హోదా సాధించేవరకు జనసేన పోరాటం కొనసాగిస్తుందని, నేడు జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు జనసేన జాతీయరహదారి నిర్బంధంలో పాల్గొనడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా అన్నిపార్టీలు కలిసి రాష్ట్రప్రయోజనాలు రాబోట్టుకునేందుకు, ప్రత్యేక హోదా అనే బలమైన వాణి వినిపించేందుకు సిద్ధంగా వున్నామని అన్నారు. కాంగ్రెస్ పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్రవిభజన చేసినందుకు ప్రజలు తమని దూరంచేశారని, అయితే రాష్ట్రవిడిపోయిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలని అనేక అంశాలు పునర్విభజన చట్టంలో పెట్టిందన్నారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన బీజేపీ, టీడీపీలు రాష్ట్రానికి తీవ్రఅన్యాయం చేశారని అన్నారు. ఆంధ్రప్రజలు ఆగ్రహానికి గురికాకముందే హోదా జోన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వామపక్ష నేత జేవీ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రత్యేక హోదాపై నేడు ప్రజలు రోడ్లపైకి రావడం జరిగిందని, ఎప్పటికైతే రాజకీయపక్షాలన్ని ఒకే వాణివినిపించేందుకు జేఏసీగా ఒకే నినాదంతో ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. ఖచ్చితంగా కేంద్రం మెడలు వంచి రాష్ట్రప్రయోజనాలు రాబోట్టుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు వంశీకృష్ణ యాదవ్, కొయ్యప్రసాద్, రవిరెడ్డి, జాన్‌వెస్లీ, బి.సునీల్, గరికిన గౌరి, బొట్టా స్వర్ణ, జనసేన నాయకులు జనసేన గోపి, తిర్పతి, దుర్గా, సుదా, రమేష్, రాజు, శేఖర్, వామపక్ష నేతలు ఎం. పైడిరాజు, జె.డి.నాయుడు, ఆర్వేఎస్కుమార్, ఏ. విమల, మాధవి, వై.రాజు, సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు కందుల నాగరాజు, హైదర్ అలీషిండా, బొరబాబ సుధకర్, తదితరులు పాల్గొన్నారు.



దిగ్బంధ కార్యక్రమంలో అలయ్ బలయ్ ప్రారంభిస్తున్న చలసాని శ్రీనివాస్

ఎన్ఏడీ జంక్షన్‌లో

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా విషయం గురించి పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానంపై చర్చకు గత నాలుగు రోజులుగా స్పీకర్ అనుమతించ కుండా కేంద్రంలో మోడీ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని వైఎస్సార్సీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ గురువారం ఎన్ఏడీ కొత్త రోడ్ జంక్షన్‌లో జాతీయ రహదారుల దిగబంధం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు వామ పక్షాలు అయినా సీపీఐ, సిపిఎం సంయుక్త ఆధ్వర్యములో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఎన్ .ఎ .డి జంక్షన్ నుండి సుమారు 3కిలోమీటర్ల మేర ట్రాఫిక్ 45నిమిషాల పాటు స్తంభించిపోయింది .ప్రత్యేక హోదా నినాదంతో ఎన్ఏడీ జంక్షన్‌లో బైఠాయించి షో కార్యులు ప్రదర్శించారు .పార్టీ నగర కార్యదర్శి చల్ల ఈశ్వర్ వినూత్నంగా ఎన్ఏడీ జంక్షన్‌లో ప్రత్యేక హోదా కోరుతూ తమ పార్టీ నాయకులతో క్రికెట్ ఆడారు . మళ్ల విజయప్రసాద్ హోదా కోసం ఎందాకైనా పోరాడుతామని బాబు అంటున్నారు. అయనకు చిత్తశుద్ది ఉంటే ఎందాకో అక్కర్లేదు, రాష్ట్రంలోని మొత్తం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోమనండి. ముస్లింలు రంజాన్ మాసంలో ఉపవాసం పాటించినట్లు 30 రోజులు ఆమరణ దీక్ష చేసేందుకు బాబు సిద్ధమైతే తేదీ ప్రకటించమనండి. మేము మా పార్టీ నాయకులు కలసి దీక్షలో కూర్చుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బయాని శ్రీధర్, దువ్వా ప్రసాదరెడ్డి, వైఎస్సార్ సిపి సిటీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు కటరిండి జగన్నాథ్ పక్కి దివాకర్ ,గార్ల అప్పలస్వామినాయుడు, ఆదారి శ్రీను, ముఖ్య వాలి నానాజీ , పివి సురేష్ ,నగర కార్యదర్శులు ఎల్లపు వెంకటేశ్వరరావు సి హెచ్ జీవన్ కుమార్ ,అక్క పైడిరాజు , బాబీ శ్యాం కుమార్ రెడ్డి , అల్లా కృష్ణ, దొడ్డి సతీష్ , దొడ్డి కిరణ్, వెంకటరెడ్డి , సేన్ బాబ్జి , సీపీఐ కార్యవర్గ సభ్యుడు సత్య అంజనేయ , జె .రాంబాబు , సిపిఎం నగర ప్రధానకార్యదర్శి డాక్టర్ బి .గంగారాం ,కార్యవర్గ సభ్యులు పి వెంకట్రెడ్డి ,మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ, ఒ. అప్పారావు మరియు మహిళలు పార్టీ వివిధ సంఘాల నాయకులు నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, పసుపులేటి ఉషాకిరణ్ , శ్రీదేవివర్మ అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.



రోడ్డుపై బైఠాయించిన వామపక్షాలు



ఎన్ఏడీ జంక్షన్‌లో క్రికెట్ ఆడుతున్న వైసీపీ నేతలు

గాజువాకలో జాతీయ రహదారి దిగ్బంధం



గాజువాక న్యూస్ లీడర్ : రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంకుశ దోరణి అవలంభిస్తున్న నేపధ్యంలో రాష్ట్రంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీలు రోడ్డెక్కాయి. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అనే నినాదాలతో రోడ్లన్నీ మారు మ్రోగాయి. దానిలో భాగంగా అధికార తెలుగుదేశం పార్టీతో పాటుగా ప్రధాన ప్రతిపక్షం వైసిపి, సిపిఐ, సిపియం పార్టీల ఆధ్వర్యంలో గాజువాకలో ఉన్న జాతీయ రహదారిని దిగ్బంధించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెదెపా మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర, జిల్లా తెదెపా వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వైసీపీ సమన్వయ కర్త తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో వివిధ వార్డులకు చెందిన నాయకులు, సిపిఐ, సిపియం,జనసేనా నాయకులు పాల్గొన్నారు పల్లా శ్రీనివాస్, ప్రసాదుల శ్రీనివాస్, గంధం శ్రీను, తో పాటుగా అంటో ఉనలో పాల్గొన్న మార్పుపూడి పరదేశి, పూర్ణానందశర్మ, కటికల కల్పన, సిపియం నాయకులు జి సుబ్బారావు, వెంకటరావు, పాల్గొన్నారు.

తెదెపా ఆధ్వర్యంలో...

కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంపై నిరకున దోరణి అవలంభిస్తుందని మాజీ కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాలతో నిర్వహించిన జాతీయ రహదారుల దిగ్బంధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోదిపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ ఎన్నికలు బీజేపీకి చివరి ఎన్నికలని తెలిపారు. ఇక కేంద్రంలో ఆయన పాలన కొనసాగదని తెలిపారు. బిజెపి జాతీయ నేతలు ఇప్పటికే ఒక్కొక్కరుగా రాజీనామాలు చేస్తున్నారని దానికి గల కారణం మోడి అహంకారపాలనే నని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాదుల శ్రీను, నర్వ సిద్ది అనంతలక్ష్మి, గంధం శ్రీను, దొడ్డిరమణ, మంత్రి మంజుల, సీతారాం, తదితర నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని అన్యాయాన్ని చేసాయని గాజువాక వైసిపి సమన్వయ కర్త తిప్పల నాగిరెడ్డి సూచించారు. కార్యక్రమంలో భాగంగా గురువారం జాతీయ రోడ్ల దిగ్బంధం కార్యక్రమంలో భాగంగా పాత గాజువాక కూడలి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న అన్ని అంశాలూ అమలు జరగాలని తెలిపారు. బిజెపి, తేదేపా రెండూ రాష్ట్రాన్ని నట్టేట ముంచాయని ఆందోళన వ్యక్తం చేసారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చేవరకూ వైసిపి ఆందోళనలు కొనసాగిస్తూనే ఉంటుందని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారు, వివిధ వార్డులకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే



జాతీయ రహదారిపై బైఠాయించిన నేతలు

తగరపువలస, న్యూస్‌లీడర్ ప్రత్యేక హెూదా కోసం నిరసన తెలియజేస్తు వామ పక్ష పార్టీలు గురువారం తగరపువలస జాతీ రహదారిపై బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేసారు. దీంతో ట్రాఫిక్ ఎక్కడిక్కడ స్తంభించిపోయింది నిరసనలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, ఎ. వెంకటరావు, సీపీఐ కార్యదర్శులు ఎ.బాబూరావు, ఎస్. అప్పలరాజు, సీపీఎం నేతలు రవ్వా నర్సింగరావు,ఐద్వా అధ్యక్షురాలు బ్రాహ్మణి, సభ్యులు నాగమణి బాబ్జీ, వి.వి.రమణ, కాపూరి రమణ, తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాల్సిందేనని లేనిపక్షంలో తమ పోరాటం మరింత ఉధృతం చేస్తామని నినాదాలు చేసారు.

నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

పెట్రోలియం యూనివర్శిటీ డైరెక్టర్ ప్రసాద్

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ప్రతి ఒక్కరు నీటి వృదాను అరికట్టేవిధంగా కృషి చేయాలని పెట్రోలియం యూనివర్శిటీ డైరెక్టర్ వీఎస్ఆర్‌ఆర్. ప్రసాద్ అన్నారు. ప్రపంచ నీటి సంరక్షణ దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గురువారం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నీటి వృదాపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటాది ఒక అంశం ఇవ్వడం జరుగుతుందని, అలాగే ఈ ఏటాది 'నేచర్ ఫర్ వాటర్' అనే థీమ్ ప్రపంచ నీటి సంరక్షణ దినోత్సవంలో పెట్టారన్నారు. దేశంలో నాలుగు పెద్దనదులు వుంటే అందులో రెండు నదులు మన రాష్ట్రంలో వున్నాయన్నారు. అయినప్పటికి నీటికొరత వుందంటే వినియోగించుకోవడంలో అవగాహన లేకపోవడం వలన అన్నారు. ప్రతి ఒక్కరు 67 శాతం నీటి వృదా చేస్తున్నారని చెప్పారు. వర్షపు నీటిని నిల్వ చేయడం, నీటి కాలుష్యాన్ని అరికట్టాలన్నారు. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఎంతో నీటిని ఆదా చేసుకోవచ్చునని వెల్లడించారు. ప్రతి జీవరాశికి ఈ భూమి నీరు కావాలని, నీరు లేని ప్రదేశాన్ని ఊహించుకోవడమే కష్టమన్నారు. పరిశ్రమలు, గృహ అవసరాలకు తగిన నీరును మాత్రమే పొదుపుగా వాడాలన్నారు. పర్యావరణాన్ని పాడచేయడమే కాకుండా భవిష్యత్ తరాలకు నదులను కూడా కలుషితం చేస్తున్నామని, పైగా ఆ నేరాన్ని అధికారులు, ప్రభుత్వాలుపై వేయడం పరిపాటిగా మారిందన్నారు. మన నీటిని మనమే రక్షించుకుని భావితరాలకు అందించాలని తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలి చీఫ్ ఇంజనీర్ ఎస్.వి. భాస్కరరావు మాట్లాడుతూ జలవనరులు తగ్గిపోవడానికి ప్రత్యేక ఉదాహరణలు నగరంలో సీతంధార అంతరించిపోయిందని, అలాగే మాధవధార వున్నప్పటికి అంతరించిపోయే ప్రమాదంలో వుందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని కాపాడుకుంటున్నామా అలాగే నీటిని కాలుష్యబారినా పడకుండా కాపాడుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీడీడబ్ల్యూటీ ప్రకాశం టాటా, గ్రౌండ్ వాటర్ డీడీ. శాస్త్రీ, లక్ష్మనారాయణ , అధిక సంఖ్యలో విద్యార్థులు, కాలుష్య నియంత్రణ సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొని నీటి వృదా అరికట్టడంపై ప్రతిజ్ఞ చేశారు.



సదస్సులో మాట్లాడుతున్న డైరెక్టర్ ప్రసాద్

24న 'ఎవరిది' మూవీ ప్రీ లాంచ్

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: వారాహి సినీ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మించిన "ఎవరిది" మూవీ ప్రీ లాంచ్, ట్రైలింగ్ కార్యక్రమాన్ని ఈ నెల 24న నిర్వహిస్తున్నట్లు దర్శకుడు గీతా ప్రసాద్ తెలిపారు. గురువారం విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సస్పెన్స్ థ్రిల్లర్ కథాంశంతో రెండు గంటల పది నిమిషాల నిడివి తో ఈ సినిమాను రూపొందించడం జరిగిందని చెప్పారు.24న పోర్ట్ సీతారామ కళ్యాణ మండపం లో సాగరి ఓపెన్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నిర్మాత డాక్టర్ హర గోపాల్ మాట్లాడుతూ సస్పెన్స్ థ్రిల్లర్ కాన్సెప్ట్ అయినప్పటికీ అంతర్లీనంగా సందేశం కూడా ఉంటుందని అన్నారు. విశాఖకు చెందిన కళాకారులు అందరూ ఈ చిత్రం లో పని చేయడం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం ఈ సినిమా సెన్సార్ కు వెళ్లిందని పేర్కొన్నారు. సెన్సార్ పూర్తి అయ్యాక విడుదల తేదీని ప్రకటిస్తామని చెప్పారు.హీరో రమణ మూర్తి మాట్లాడుతూ ఎంతో కష్ట పడి ఈ సినిమాను చేయడం జరిగిందని అన్నారు.నిర్మాణ విషయంలో నిర్మాత,దర్శకులు ఎక్కడా రాజీ పడకుండా అద్భుతంగా ఈ చిత్రాన్ని తీశారని అన్నారు. ఈ సమావేశంలో కో-డైరెక్టర్ షరీఫ్, కొరియోగ్రాఫర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హరగోపాల్

రహదారుల నిర్బంధం రాష్ట్రం దిగుజారుడికి నిదర్శనం

- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చక్రవర్తి

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: జాతీయ రహదారుల నిర్బంధం ఎవరైతే చేస్తున్నారో అది రాష్ట్రం దిగుజారుడికి నిదర్శనమని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెఎన్‌బీ చక్రవర్తి అన్నారు. బీజేపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాక్షాత్తు ముఖ్యమంత్రే ఈ కార్యక్రమాలకి దర్శకత్వం వహించడం సిగ్గుచేటు అన్నారు. ఎవరో అడ్రస్ లేని వ్యక్తులు పిలుపునిస్తే రాష్ట్రంలో వున్న ప్రతిపక్షం, జనసేన పార్టీలు దానికి మద్దతు ఇవ్వడం మంచిదికాదన్నారు. బాధ్యత రాహిత్యానికి నిదర్శనం అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడే ప్రతి విషయం బూటకమని దుయ్యబట్టారు. ఎన్నికల లబ్ధి కోసం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు విడనాడాలన్నారు. 2014లో రాష్ట్రప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే విశాఖ కు చెందిన ఆదారి కిషోర్ కుమార్ ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ ఎంపీ హరిబాబు ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఈ సమావేశంలో బీజేవైఎం నాయకులు సురేంద్ర మోహన్, చంద్రశేఖర్, ఫణీంద్ర, వేణు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చక్రవర్తి

12 వ వార్డు ప్రజల దాహార్తి తీర్చిన వైసీపీ నేత

అక్కయ్యపాలెంలో ట్యాంకర్లు ద్వారా సరఫరా
సత్యనారాయణ సేవలకు పలువురు అభినందనలు

విశాఖపట్నం,న్యూస్ లీడర్ వేసవి ప్రారంభంలోనే నగరంలో " నీటికి కటకట" ఏర్పడుతుండడంతో ప్రజల దాహార్తి తీర్చేందుకు జీవీఎంసీ 12 వార్డు వైఎస్ఆర్‌సీపీ నాయకుడు పోతు సత్యనారాయణ నడుం కట్టారు. తమ వార్డులో పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు నీటి కోసం అల్లాడిపోవడాన్ని గమనించి వారికి తోడ్పాటు అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా జీవీఎంసీ ట్యాంకర్ ద్వారా మంచినీటిని ప్రత్యేకంగా తెప్పించి 12వ వార్డులోని అక్కయ్యపాలెం, 80 అడుగుల రోడ్డు పరిసర ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైనంత మంచినీటిని అందించడంతో పెద్దఎత్తున స్థానికులు బిందెలు, బకెట్లతో నీటిని తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమాన్ని పోతు సత్యనారాయణ స్వయంగా నిర్వహించారు. ట్యాంకర్ వద్దకు వచ్చినవారందరికీ నీరందేలా సహకరించారు. ఈ సందర్భంగా స్థానికులు పోతు సత్యనారాయణను అభినందించారు. జీవీఎంసీ కుళాయిలు ద్వారా తగినంత నీరు రావడం లేదని, ట్యాంకర్లు ద్వారా కూడా అవసరమైన సరఫరా లేకపోవడంతో తీవ్రమైన ఎండలతో నీటి కోసం నానా పాట్లు పడుతున్నామని, తమ సమస్యను అర్థం చేసుకొని సత్యనారాయణ తమకు నీరందించారంటూ ఆయనపై స్థానికులు అభినందనల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో గోవిందరాజులు, కె.క్రిష్ణ, గుమ్మడి కామినాయుడు తదితరులు పాల్గొన్నారు.



23 నుంచి శ్రీరామ నవమి మహోత్సవాలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈ నెల 23నుంచి 25వ తేదీ వరకు గవర కాంచెట్ల పాలెం శ్రీ హనుమాన్ సీతారామ పంచాయతన ఆలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 23వ తేదీ శుక్రవారం ఉదయం 8.30గంటలకు స్వామివారి దివ్యమంగళ విగ్రహ తిరువీధోత్సవం, గణపతి పూజ, పుణ్యాహవచనము, ఉత్సవమూర్తుల సహస్రనామార్చన, కళశ స్థాపన, సాయంత్రం 5గంటలకు మహిళలచే సీతమ్మ వారికి సామూహిక కుంకు మార్చనలు, 24వ తేదీ శనివారం ఉదయం 8 గంటలకు వివిధ రకాల సుగంధ ద్రవ్యములు, పంచ రసాలతో పంచామృతాలతో మూలవిరాటుకు అభిషేకాలు, 108 కళశాలతో కలాభిషేకం అర్చనాది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 5గంటలకు సుందర కాండ పారాయణం, దీపాలంకరణ జరుగుతాయని, 25వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనము, పంచగవ్య ఆరాధన, రక్షాసూత్రధారణ, సీతారామ దివ్య కళ్యాణం జరుగుతాయని, సాయంత్రం 7గంటలకు సహస్రనామార్చన, పుష్పోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్

విశాఖపట్నం

శుక్రవారం 23-3-2018

పంచాంగం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు ఫాల్గుణ మాసం శుక్లపక్షం

శు.షష్ఠి మ. 12:03 వరకు
రోహిణి సా. 4:46 వరకు
వ.వర్జ్యం రా. 10:06 నుండి 11:37 వరకు
దు.ము. మ. 12-23 నుండి 1-21 వరకు
రా.కా.ఉ.10-28 నుండి 12-11 వరకు

డేటా చౌర్యం!


తాజా సాంకేతిక పరిజ్ఞానం మూలంగా ఒక వ్యక్తి ఇష్టాయిష్టాలు, ప్రయోజనాలు, స్థితిగతులు మొదలైనవన్నీ వారికితెలుసుకుంటారే. ఇతరులు చేతికి చేరే ప్రమాదం ఏర్పడింది. ఈ వివరాల ఆధారంగా వారిని ఏ విధంగా ఆకర్షించాలో వ్యాపార సంస్థలు ఎత్తుగడలను రూపొందించుకోవచ్చు. వినియోగదారులు తాము ఒక వ్యాపార వ్యూహంలో భాగంగా ప్రభావితం అవుతున్నామనేది గ్రహించలేరు. ఇది నైతికంగా సమర్థనీయం కాదు. అయితే వినియోగదారుల డేటాను సేకరించడం ద్వారా ప్రభుత్వాలు వ్యక్తుల హక్కులను హరించవచ్చునని, ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టవచ్చునని ఎంతోకాలంగా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇది వ్యాపార సంస్థలు ఉపయోగించుకోవడం కన్నా ప్రమాదకరమైనది. భారతీయుల వ్యక్తిగత వివరాలను దొంగిలించదల్చుకుంటే సహించబోమంటూ కేంద్ర ఐటీ, న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ సోషల్ మీడియా సైట్ ఫేస్‌బుక్ స్థాపకుడిని హెచ్చరించడం సందర్భోచితంగా ఉన్నది. ప్రభుత్వం భావవ్యక్తీకరణ స్వేచ్ఛను గుర్తిస్తున్నది. సోషల్ మీడియా వేదిక స్వేచ్ఛగా అభిప్రాయాలు పంచుకోవాలనేదే తమ అభిమతమని అయితే అవాంఛనీయ విధానాల ద్వారా ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేయ ప్రయత్నిస్తే సహించబోమని ఆయన స్పష్టం చేశారు. అమెరికాలో, బ్రిటన్‌లో ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయడానికి సోషల్ మీడియా ఉపయోగపడిన తీరు ప్రజాస్వామ్య ప్రక్రియను ఉలిక్కిపడేలా చేసింది. 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లోనూ, ఐరోపాకు దూరంగా బ్రిటన్‌లో బ్రెగ్జిట్‌పై ప్రజాభిప్రాయ సేకరణ జరిగినప్పుడు కేంబ్రిడ్జ్ అనలిటికా అనే సంస్థ ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయడానికి సోషల్ మీడియాను ఉపయోగించుకున్నదనే ఆరోపణలు దుమారం రేపుతున్నాయి. దీంతో అమెరికాలోనూ, బ్రిటన్‌లోనూ ఈ సంస్థపై దర్యాప్తు సాగుతున్నది. ఇలాగా భారతదేశంతోపాటు దక్షిణాసియా దేశాలలోనూ ఈ కేంబ్రిడ్జ్ అనలిటికా చాప కింద నీరులా ప్రవేశిస్తున్నదనే వార్తలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. మన దేశంలో 2019 ఎన్నికలలో సహకరిస్తామంటూ ఈ సంస్థ కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకత్వాలతో చర్చలు జరుపుతున్నదని తాజా వార్తలను బట్టి తెలుస్తున్నది. అయితే దేశంలోని రాజకీయపక్షాలు కూడుకున్నట్టు ఇటువంటి అనారోగ్యకర పోకడలను అడ్డుకునే విధానాన్ని చర్చించాలి. కానీ బాధ్యతాయుతంగా వ్యవహరించవలసిన బీజేపీ, కాంగ్రెస్ పరస్పరం బురద జల్లుకుంటున్నాయి. కేంబ్రిడ్జ్ అనలిటికాతో సంబంధాలు ఉన్నది మీరంటే మీరని విమర్శించుకుంటున్నాయి. కేంబ్రిడ్జ్ అనలిటికా సంస్థ ఫేస్‌బుక్ ఆధారంగా వినియోగదారుల వ్యక్తిగత వివరాలను సేకరించి తదుపరి ఒప్పందం కుదుర్చుకున్న నాయకులకు మద్దతుగా ప్రచారం చేయడానికి ఉపయోగించుకున్నది. ఒక పరిశోధకుడు తన పరిశోధన కోసమనే కారణం చూపి ఈ వివరాలను సేకరించాడు. అంతిమంగా ఈ వివరాలు కేం బ్రిడ్జ్ అనలిటికా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న నాయకుల కోసం ఉపయోగపడ్డాయి. ఈ వినియోగదారుల డేటా (డేటా) చౌర్యం పాల్పడినట్టు తెలిసి ఫేస్‌బుక్ సంస్థ చూడనట్టు వ్యవహరించింది. వ్యక్తిగత వివరాలను పెద్ద ఎత్తున సేకరించడం ద్వారా తాము రాజకీయాలను ప్రభావితం చేశామని కేంబ్రిడ్జ్ అనలిటికా సంస్థ సీఈవోగా పనిచేసిన వ్యక్తి స్వయంగా వెల్లడించడం గమనార్హం. ఎన్నికలను ప్రభావితం చేయడానికి కేంబ్రిడ్జ్ అనలిటికా అనుసరించిన విధానాలు దిగ్భ్రాంతికరంగా ఉన్నాయి. వ్యక్తిగత వివరాలను సేకరించడమే కాకుండా, ఆ వివరాలు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రత్యర్థుల ప్రతిష్ఠను దెబ్బతీయడానికి యువతులను ఎరగా వేశారు. దాదాపు ఐదు కోట్లమంది వివరాలను సేకరించారు. ఇంట్లైకి పైగా రాజకీయ పోటీలలో ఈ సంస్థ తలదూర్చిందనేది ఆ సంస్థ సీఈవోగా ఉండిన వ్యక్తి సమర్థించుకున్నట్టు చెప్పిందే. ...

రక్షించే జీవనాడులను మనం రక్షించుకుందాం

మన దాహార్తిని తీర్చే వనరులను నింపుకుందాం

పరమపూజ్య శ్రీశ్రీ రవిశంకర్

ఈరోజు ప్రపంచంలో నీటి ఎద్దడి ఉంది అని చెప్పడమంటే, భూగోళం ఎదుర్కొంటున్న అతి పెద్ద సంక్షోభాన్ని తక్కువ చేసి చూపడమే అవుతుంది. ఇంతకుముందు నీటి ఎద్దడి గురించి అంటే తాగునీటి కొరత గురించి, తాగునీటిని ప్రజలకు అందించడం గురించి మాత్రమే ప్రపంచమంతా చర్చించేది. అయితే ఈనాటి పరిస్థితి వేరు. నీరు పుష్కలంగా లభించే దేశాలలో ఈనాడు కరువు పరిస్థితులు చూస్తున్నాం, అభివృద్ధి చెందిన నగరాలలో నీటికి రేషన్ పెట్టాల్సిన పరిస్థితులు, ఏనాడూ ఊహించని ప్రదేశాలలో వరదలు, హరికేన్ తుపానులు వస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నీటి ఎద్దడి అనేది కేవలం నీరు దొరకకపోవడానికే పరిమితం అయ్యే సమస్య కాదని అర్థమౌతోంది. భారతదేశపు పరిస్థితి కూడా ఇంతకంటే గొప్పగా ఏమీ లేదు. పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ, వనరుల నిర్వహణ, యాజమాన్య లోపాలు, జీవన విధానాలలో మార్పుల ఫలితంగా పెరుగుతున్న నీటివాడకం ఇవన్నీ కలిసి ఈ దేశాన్ని తీవ్రమైన నీటి సంక్షోభం వైపుకు తీసుకువెడుతున్నాయి. దేశంలో 54శాతం ప్రాంతం నీటి లభ్యతలో ఒత్తిడిని ఎదుర్కొంటుండగా, ఉన్న నీటివనరులలో చాలాభాగం ఎండిపోతున్నాయి, లేదా తీవ్రంగా కలుషితమై ఉన్నాయి. ...



(ఇంకుంది)

... నదీవనరుల పరిరక్షణకు చక్కని వ్యవస్థ ఉండేది. దక్షిణభారతదేశంలోని ప్రతి గ్రామంలోనూ అనేక గొలుసుకట్టు చెరువులు ఉండేవి. అవి నీటిని నిల్వచేయటమే కాక, భూగర్భజలాలను పెంచి పోషించేవి. ప్రతి దేవాలయ ప్రాంగణంలోనూ ఒక తల్లిలాంటి కోనేరు ఉండి, కరువు పరిస్థితులలో గ్రామప్రజలకు మంచినీటికి ఇబ్బందిలేకుండా ఆదుకునేది. గ్రామీణ ప్రాంత ...

... భూగర్భ జలాల మట్టం గణనీయంగా పెరగటాన్ని అక్కడి ప్రజలు గుర్తించగలిగారు. ...

... భాగస్వాములు కావాలి. పర్యావరణాన్ని అన్నిటికంటే ఎక్కువగా కలుషితం చేసేది మానవుని దురాశ. స్వల్ప లాభాలకోసం మనం చూసే పోకలాట, భూమి అంతా ఒకే జీవం అని, నదులు దాని జీవనాడులనే సత్యాన్ని గ్రహించనివ్వకుండా మన కళ్లను కప్పేస్తోంది. ఇప్పటికైనా కళ్ళు తెరచి, మన జీవనాడులు, జీవనదులు ఆరోగ్యంగా ఉంటేనే మనమూ అభివృద్ధి చెందగలమని గ్రహిస్తే మేలు!

దిన ఫలాలు

శుక్రవారం -23-3-2018

మేషం: పారిశ్రామిక రంగం వారికి ఊహించని చికాకులెదురవుతాయి. రచయితలకు, పత్రిక, మీడియా రంగాల్లో వారికి పనిభారం అధికం కాగలదు.

వృషభం: ఆర్థికలావాదేవీలు, ఇతరత్రా ఒప్పందాలకు సంబంధించిన విషయాల్లో పునరాలోచన అవసరం. ప్రింటింగ్, స్టేషనరీ రంగాల్లో వారికి సదవకాశాలు లభిస్తాయి.

మిథునం: ముఖ్యుల పట్ల ఆరాధన పెరుగుతుంది. సహోద్యోగులతో వాగ్వాదాలకు దిగకండి. కిరాణా, ఫ్యాన్సీ రంగాల్లో వారికి కలిసిరాగలదు.

కర్కాటకం: ఆర్థిక విషయాల్లో సంతృప్తి కానవస్తుంది. శ్రీవారు, శ్రీమతి గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలిగించే పరిణామాలు ఎదుర్కొంటారు.

సింహం: వస్త్ర, పీచు, కలంకారి, బంగారు వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ట్రాన్స్‌పోర్ట్, ఎక్స్‌పోర్ట్, ట్రావెలింగ్ రంగాల వారికి ఆశాజనకం.

కన్య: ఆర్థిక ఇబ్బందులు లేకపోయినా సంతృప్తి వుండ దాలదు. వాహనచోదకులకు ఆటంకాలు తప్పవు. కాంట్రాక్టర్లకు పనివారితో చికాకులు తలెత్తగలవు.

తుల: కుటుంబీకుల మధ్య అనురాగ వాత్సల్యాలు పెంపొందుతాయి. దీటికిమాటికి ఎదుటివారిపై అసహనం, ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశీ వ్యవహారాలు మీకు అనుకూలిస్తాయి.

వృశ్చికం: శస్త్రచికిత్సల సమయంలో వైద్యులకు ఏకాగ్రత ముఖ్యం. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లులు మంజూరవు తాయి. వృత్తి, ఉద్యోగస్తులకు చికాకులు తప్పవు.

ధనస్సు: బ్యాంకు వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది.

మకరం: దంపతుల మధ్య విభేదాలు తొలగిపోతాయి. ఉల్లాసంగా గడుపుతారు. గృహానికి కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రయాణాల లక్ష్యం నెరవేరుతుంది.

కుంభం: ఆర్థిక విషయాల్లో సంతృప్తి కానవస్తుంది. దైవ కార్యాల్లో చురుకుగా పాల్గొంటారు. ఒక శుభకార్యానికి హాజరు కాకపోవడం వల్ల సన్నిహితుల నుండి అసంతృప్తి ఎదురవుతుంది.

మీనం: కీలకమైన వ్యవహారాల్లో అనుభవజ్ఞుల సలహా తీసుకోవడం మంచిది. స్త్రీలకు ఆహార, ఆరోగ్య విషయాల్లో మెళకువ అవసరం.

మొలకెత్తిన వెల్లుల్లితో అద్భుతమైన లాభాలు



వెల్లుల్లితో మనకు ఎలాంటి ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగు తాయో అందరికీ తెలిసిందే. ... మొలకెత్తిన వెల్లుల్లి ఉంటే కలిగే లాభాలివే... మొలకెత్తిన వెల్లుల్లి తయారీ విధానం ఇలా...

చరిత్రలో మార్చి 23



ప్రపంచ వాతావరణ దినోత్సవం

1749 : ప్రముఖ ఫ్రెంచ్ గణిత శాస్త్రవేత్త,ఖగోళ శాస్త్రవేత్త పియరీ సైమన్ లాప్లేస్ జననం. (మ.1827)

1893 : భారత దేశ ప్రముఖ ఆవిష్కర్త,ఇంజనీర్ జి.డి.నాయుడు జననం. (మరణం:1974)

1910: ప్రముఖ సోషలిస్టు నాయకుడు, సిద్ధాంతకర్త రాంమనోహర్ లోహియా జన్మించాడు.

1942 : రెండవ ప్రపంచ యుద్ధంలో హిందూ మహాసముద్రములో అండమాన్ దీవులను జపనీయులు ఆక్రమించుకున్నారు.

1956 : ప్రపంచంలో మొదటి ఇస్లామిక్ రిపబ్లిక్ దేశంగా పాకిస్తాన్ అవతరించింది.(పాకిస్తాన్ గణతంత్ర దినోత్సవం)

1992: ప్రముఖ ఆర్థికవేత్త, అర్థశాస్త్ర నోబెల్ బహుమతి గ్రహీత ఫ్రెడరిక్ హేయక్ మరణం.

1994: కపిల్ దేవ్ చివరి టెస్ట్ మ్యాచ్ ఆడిన రోజు (సెప్టెంబరు 22, 190 7 మార్చి 23, 1930)

1931 : భారత స్వాతంత్ర్యోద్యమంలో కృషి చేసిన భగత్ సింగ్(జ. 1907),రాజ్ గురు(జ. 1908) మరియు సుఖ్ దేవ్(జ. 1907) లు ఉరి తీయబడ్డారు.

స్వాతంత్ర్య సమర యోధుడు. ప్రఖ్యాత ఉద్యమకారుడు. భారత స్వాతంత్ర్యోద్యమములో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులలో ఆయన ఒకడు. ఈ కారణంగానే 'షహీద్ భగత్‌సింగ్‌గా కొనియాడబడతాడు'. చరిత్రకారుడు కె.ఎన్. పణిక్కర్ ప్రకారం భగత్‌సింగ్, భారత దేశంలో ఆరంభ మార్క్సిస్టు. భగత్ సింగ్ హిందు స్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ స్థాపక సభ్యులలో ఒకడు. ఇప్పుడు పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా గ్రామంలో కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు భగత్ సింగ్ జన్మించాడు. భారత్‌లో బ్రిటీషు పాలన ను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో ఆయన జన్మించాడు. యుక్త వయస్సులోనే ఐరోపా విప్లవ ఉద్యమాలను గురించి చదివిన సింగ్ అరాజక వాదం, సామ్యవాదములకు ఆకర్షితుడయ్యాడు. అనేక విప్లవాత్మక సంస్థల్లో ఆయన చేరాడు.

శ్రీవేంకటేశ్వర వైభవము

శ్రీ స్వామి పుష్కరిణీ పుణ్యతీర్థం



(సర్వతీర్థ ప్రధాన మైన శ్రీ స్వామి పుష్కరిణి ...)

... అఖిల పురుషార్థ ప్రదాయమైన ఈ శేషాచలక్షేత్ర శిఖరమున ఆనందనిలయ విమానమునందు వేంచేసి యున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి సన్నిధానమునకు ఈశాన్యభాగమున ... "శ్రీ స్వామిపుష్కరిణీతీర్థము" అను పుణ్యతీర్థము కలదు. ...

... ముక్తిదాతయగు శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శన మొసరించి శ్రీవారి తీర్థ ప్రసాదము లను స్వీకరించినచో ...

వామన పురాణము: ...

(మరియు) వాయుపురాణము: ...

శ్రీరామ నవమికి ఘనంగా ఏర్పాట్లు

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: పట్టణంలోని విజయరామరాజుపేట శ్రీసీతారామ దేవస్థానంలో ఈ నెల 25న శ్రీరామనవమి ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా 23న పెండ్లి రాట శుక్రవారం ఉదయం 11.15గంటలకు వేయనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని కోరారు. శ్రీరామనవమి రోజు ఉదయం 8.30 గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు, సారె ఊరేగింపు, ఉదయం 11.30 గంటలకు శ్రీరామచంద్రమూర్తి, సీతాదేవి కళ్యాణ మహోత్సవం అనంతరం భారీ అన్నసమారాధన జరుగుతుందని తెలిపారు. భక్తులు స్వామివారి కళ్యాణంలో పాల్గొని సహాయ సహకారాలు అందించాలని నిర్వాహకులు తెలిపారు.

మిత్రద్రోహం చేసిన బీజేపీకి తగిన గుణపాఠం తప్పదు

టీడీపీ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీష్



కార్యక్రమంలో మాట్లాడుతున్న జగదీష్

అనకాపల్లి, న్యూస్‌లీడర్:

జాతీయ రహదారుల దిగ్బంధం విజయవంతం

వచ్చేఎన్నికల్లో కాంగ్రెస్ పట్టిన గతే బీజేపీ, టీడీపీలకు పడుతుంది

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:



జాతీయ రహదారిపై బైఠాయించిన అఖిలపక్ష నాయకులు





అంగన్వాడీ కేంద్రాలను కేటగిరి-7 గా మార్చండి

అసెంబ్లీలో కోరిన ప్రభుత్వ విప్ గణబాబు



మెరుగైన సేవలు అందించడమే ఆర్ఈసీఎస్ లక్ష్యం

చైర్మన్ రమణారావు

కశింకోట, న్యూస్‌లీడర్:

ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి



నిరాహార దీక్ష చేస్తున్న గిరినాయుడు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:

బుచ్చెయ్యపేటలో పూరిల్లు దగ్ధం

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:



చురుగ్గా కస్తూర్బా అదనపు గది నిర్మాణం

రోలుగుంట, న్యూస్‌లీడర్:

బీఎస్ఎన్ఎస్ ఎంప్లాయస్ యూనియన్ వార్షికోత్సవం



వేడుకలు నిర్వహిస్తున్న బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు

నర్సీపట్నం, న్యూస్‌లీడర్

డైట్‌లో జీఎస్‌టీపై అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న అధికారి

అనకాపల్లి, న్యూస్‌లీడర్:

వాట్సప్ ద్వారా ప్రశ్నాపత్రాలు లీకేజ్

సీనియర్ అసిస్టెంట్‌గా నాగేశ్వరరావు

కరాటేలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:



24న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నర్సీపట్నం, న్యూస్‌లీడర్:

అశ్రునయనాలతో అంత్యక్రియలు

దళితుల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

మాడుగుల, న్యూస్‌లీడర్:



చీరలు పంపిణీ చేస్తున్న రామానాయుడు

రాములోరి కళ్యాణానికి అంకురార్పణ

మునగపాక, న్యూస్‌లీడర్:

పోటీ పరీక్షలకు గిరిజన విద్యార్థులకు ఉచిత శిక్షణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : గిరిజన విద్యార్థులకు డీఎస్సీ, ఇతర పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ తరగతులు ఈ నెల 26నుంచి మే 18వరకు ఇవ్వనున్నట్లు గిరిజన సంఘం విశాఖ అర్బన్ కమిటీ అధ్యక్షుడు దామోదర్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు పూర్తి వివరాలకు 7075638852,9490545295 నెంబర్లకు సంప్రదించాలని కోరారు

దేశ భవిష్యత్‌కు నాణ్యమైన పరిశోధనలే మూలం

ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రామ్మోహన్‌రావు



మాట్లాడుతున్న ఆచార్య కె.రామ్మోహన్‌రావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ దేశ భవిష్యత్‌కు నాణ్యమైన పరిశోధనలే మూలం అని ఆంధ్రాయూనివర్సిటీలోని ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ్మోహన్‌రావు తెలిపారు. వర్సిటీలోని సోషల్ వర్క్ విభాగంలో యుజిసి-డిఎస్‌పి కార్యక్రమం అమల్లో భాగంగా రీసెర్చ్ మెథడాలజీ ఇన్ సోషల్ సైన్స్‌పై ప్రత్యేక పునశ్చరణ తరగతులను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఆచార్య కె.రామ్మోహన్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఇటీవల కాలంలో దేశంలో వివిధ్న రంగాల్లో నాణ్యమైన పరిశోధనలు రావడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలను మరింత మెరుగుపరిచేందుకు గాను యుజిసి, హెచ్‌ఆర్‌డిలు విశేష కృషి చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో నడుస్తున్న వర్సిటీల్లో కూడా పరిశోధనా కార్యక్రమాల విస్తృతి మరింత పెరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ విభాగం సీనియర్ ఆచార్యులు ఆర్‌డి.సంపత్‌కుమార్, ఎపిఎస్‌వి.రంగారావు, స్వామిదాస్, జర్నలిజం విభాగాధిపతి ఆచార్య చల్లా రామకృష్ణ, ప్రతినిధులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు విశాఖపట్టణం లోని మధురవాడలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా శాంతియుత నిరసన ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర నాయకత్వ శిక్షణా శిబిరం డైరెక్టర్ కవిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. - న్యూస్‌లీడర్ , మధురవాడ

విలేకరుకు ఎస్‌సీఆర్‌డబ్ల్యూఏ చేయూత



వినతులు స్వీకరిస్తున్న శివాజి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఇటీవల లివర్ ఆపరేషన్ అయ్యి ఎ.ఎస్. టీవీ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న 99 న్యూస్ ఛానెల్ రిపోర్టర్ పి.రవికుమార్ కు స్మార్ట్ సిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అండగా నిలిచింది..బుధవారం సాయంత్రం అసోసియేషన్ సభ్యులు ఆసుపత్రికి వెళ్లి రవికుమార్‌ను పరామర్శించారు..చికిత్స నిమిత్తం రూ. పదివేలు ఆర్థిక సాయం అందజేశారు ఈ సందర్భంగా ఎస్‌సీఆర్‌డబ్ల్యూఏ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ డాక్టర్ ఐహెచ్ అహ్మద్‌ని కలిసి రవికుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని అతను త్వరగా కోలుకోనేందు మెరుగైన చికిత్స అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సహాయ కార్యదర్శి సత్య, మెంబర్లు ఆజమ్..దొండా రమేష్,తదితరులు పాల్గొన్నారు

ప్రత్యేక హోదా కోసం వినూత్న ప్రదర్శన



ఎన్ఏడీ న్యూస్‌లీడర్ ప్రత్యేక హోదా కోరుతూ స్థానిక జీవిఎంసి 43 వార్డు కంచరపాలెం కుంచమాంబ గుడి వద్ద గురువారం టిడిపి నాయకులు ధ్యానించారు .ఈ మేరకు 41,43 టీడీపీ వార్డ్ అధ్యక్షుల ఆధ్వర్యంలో రహదారి దిగ్బంధం చేసి వినూత్నంగా నల్లరిబ్బన్ నోటికి కట్టుకుని రోడ్డుపై ధ్యానించారు . ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాధనే లక్ష్యంగా టిడిపి ప్రభుత్వం పోరాడుతుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు . ఈ కార్యక్రమంలో టిడిపి 41 వార్డు టిడిపి నాయకులు పెంటకోట అబయబాబు కార్తీక్ (కుట్టా) రంజిత్ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు .

వ్యాపారులు ధరల పట్టికలు పెట్టాలి



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

టెక్కలి, న్యూస్‌లీడర్ శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం టెక్కలి పట్టణం లో గల వ్యాపార వేత్తలు విక్రయాలకు ఎటువంటి ధరల పట్టికలు కొనుగోలు తగు రశీదులు ఇవ్వడం లేదని వినియోగదారులు టెక్కలి మేజర్ పంచాయతీ సెక్రటరీ వెంకట శ్రీ నివాసరావుకు వివిధ పలం జిల్లా కన్వీనర్ జనచైతన్య మండలం, పెర శ్రీధర్, పినిమింటి దుర్గారావు,దేవది. వాని, కొత్తపల్లి రామారావు, పలువురు పట్టణ ప్రజలు వినతిపత్రం అందజేసినారు.

మైనార్టీలు చంద్రబాబుకు బాసటగా నిలవాలి

మాజీ శాసనసభ్యులు రెహమాన్



సమావేశంలో మాట్లాడుతున్న రెహమాన్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కొత్తగా ఏర్పాటయిన రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీఇచ్చిన బీజేపీ నాయకులు తీరా అధికారంలోకి వచ్చాక ఏపీ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని మాజీ శాసనసభ్యులు ఎస్.ఎ రెహమాన్ అన్నారు. విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అర్బన్ జిల్లా ముస్లిం, మైనారిటీ నాయకుల సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ అనేక సార్లు సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రాన్ని ఆదుకోని, రావలసిన నిధులను అందించాలని కోరిన బీజేపీ నాయకులు నిర్లక్ష్య ధోరణి వహించి రాష్ట్రాన్ని పట్టించుకోవడం లేదని, అందుకే ఆ పార్టీతో చంద్రబాబు నాయుడు తెగతెం పులు చేసుకున్నారని అన్నారు. అందుకుగాను చంద్రబాబునాయుడికి ధన్యవా దాలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రానికి రావలసిన ప్రత్యేకహోదా, రైల్వేజోన్, రాజధాని నిర్మాణానికి కావలసిన నిధులను రాబట్టుకోడానికి చంద్రబాబు నాయకత్వంలో పోరాటం చేయడానికి ముస్లిం, మైనారిటీలను సమన్వయ పరచుకొని వారికి అవగాహన కల్పించుటకు ఏప్రిల్ 1వ తేదీన ఆమ్‌కోసా ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి పెద్ద ఎత్తున ముస్లిం, మైనారిటీ నాయకులు హాజరు కావలని పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఎండీ నజీర్, అర్బన్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షు లు మొహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శి ఎండీ ఇర్ఫాన్, మైనార్టీ నాయకులు అబ్దుల్ చిన్న రెహమాన్, అబ్దుల్ అనీఫ్, రహమతుల్లా బేగ్, ముక్తార్ అలి, అన్వర్, షేక్ సుజాని, అలి, షేక్‌బాబ్జీ పెద్ద సంఖ్యలో ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

అనాథశ్రమంలో అన్నదానం, పేదలకు బియ్యం పంపిణీ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వివేకానంద అనాథశ్రమంలో ఎంఎస్ హోక్, వారి కుటుంబ సభ్యులు సంస్థ సభ్యులతో పాటు 200 మంది అనాథలకు, అన్నదానం కార్యక్రమం, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ మంతం కంటే మానవత్వం గొప్పదిచాటిచెప్పిన ఎంఎస్ హోక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ సలహాదారులు చింతపల్లి పోతురాజు, డీఎస్ అగర్వాల్, ఎంఎస్ఎన్ పాత్రుడు, రవీంద్ర, సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, డి. రాజు, అప్పలకొండ, వి. ఉమాదేవి, బానోజీరావు పాల్గొన్నారు.



ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే సహించేది లేదు

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజి



వినతులు స్వీకరిస్తున్న శివాజి

విజయనగరం న్యూస్‌లీడర్ కుల వివక్షత రూపు మాపేందుకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ కృషి చేస్తోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజి అన్నారు. జిల్లా పరిషత్ అతిథి గృహం ఆవరణలో ఎస్సీ, ఎస్టీ సంఘాలు, సంస్థల ప్రతి నిధులు, ఉద్యోగస్తులు, ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో కుల వివక్షత చాలా ఎక్కువగా ఉందని అనేకచోట్ల దళితులు, గిరిజనులపై దాడులు జరుగుతున్నా యని, అంటరానితనం ఇంకా కొనసాగుతుందని. అంటరానితనాన్ని, కుల వివక్షతను పాటించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. దళితుల భూము లను ఆక్రమించుకుంటున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. దళితుల భూములను ఆక్రమించుకుంటున్నారని అటువంటి వారిపై చర్యలు చేపట్టామని ఆయన అన్నారు. ఉద్యోగ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన తెలి పారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయడంలో అలసత్వం ప్రదర్శించిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. కుల వివక్షత రూపుమాపే విధంగా కమిషన్ కృషి చేస్తోందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఖర్చు చేయని వారిపై చర్యలు చేపడతామని తెలిపారు. సంక్షేమ పథకాలు గ్రామ స్థాయికి చేరుకొనే విధంగా చర్యలు చేపట్టామని, విద్యార్థినీ, విద్యార్థులకు వసతి గృహాలలో సక్రమంగా భోజనం అందేవిధంగా చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. జిల్లాలో వచ్చిన ఫిర్యాదులు అన్నింటినీ పరిశీలించి తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు ఎవరైనా అన్యాయం చేసినట్లయితే వారిని సహించేది లేదన్నారు. ఈ సందర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న 14 జంటలకు రూ.7లక్షల చెక్కును, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ కింద రూ.4లక్షల 32 వేల చెక్కును, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్ కింద రూ.4కోట్ల 81 లక్షల చెక్కును బుక్‌బ్యాంక్ పథకం కింద మెడిసిన్, ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్, జిల్లా రెవిన్యూ అధికారి ఆర్‌ఎస్ రాజ్‌కుమార్, సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు సునీల్ రాజ్‌కుమార్ పలువురు జిల్లా అధికారులు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, కమిషన్ సభ్యులను మర్యాద పూర్వకంగా కలిసి పూలగుచ్ఛాలు అందజేశారు.

కవిత్వంతోనే సామాజిక చైతన్యం

డాక్టర్ డీవీజీ శంకరరావు



శంకరరావును సత్కరిస్తున్న సభ్యులు

విజయనగరం,న్యూస్‌లీడర్ : కవిత్వంతో సామాజిక చైతన్యం కలుగుతుందని ప్రముఖ సాహితీవేత్త, మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు. ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగుభాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో తోటపాలెం ఎయిమ్ కాన్సెప్ట్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కవిత్వంతో యువతలో మార్పు తీసుకురావచ్చునని, శ్రీశ్రీ, దేవులపల్లి కృష్ణశాస్త్రి, గుర్రం జాషువా, గురజాడ అప్పారావు వంటి మహనీయులు తమ రచనల ద్వారా సమాజంలో గల దుర్గుణాలను సైతం పారద్రోలడంలో సఫలీకృతులయ్యారని, మంచి సాహిత్యం నేటి సమాజానికి ఎంతో అవసరమని, పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు సాహిత్యం యొక్క విలువను తెలుసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ డివిజి శంకరరావును తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్, డాక్టర్ జక్కు రామకృష్ణ, ఉపాధ్యక్షురాలు డాక్టర్ స్వప్నహైందవి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పరిషత్ అధ్యక్షురాలు ఎం.సుభద్రాదేవి, కె.విమలారాణి, పాఠశాల పరిపాలనాధికారి చింతపల్లి బాలాజీ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టి.సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయస్వామి తీర్థ మహోత్సవం

వేపాడ.న్యూస్‌లీడర్ : మండలంలోని బానాది గ్రామంలో శ్రీఅభయాంజనేయ స్వామివారి 12వ వార్షికోత్సవ తీర్థమహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఉద యం తెల్లవారుజాము నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాత, ప్రముఖ పాల వ్యాపారులు తుమ్మపూడి రమేష్‌బాబు, విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో వేదపండితులు కిశోర్‌శర్మ మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు జరిపారు. మధ్యాహ్నం 12 గంటల నుం డి భారీ స్థాయిలో అన్న సంతర్పణ నిర్వహించగా బానాది, బల్లంకి, ఎం.సిం గవరం, రెడ్డిపాలెం, పోతంపేట తదితర గ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదాలను స్వీకరించారు. ఎడ్లపరుగు ప్రదర్శనలు ప్రజలను అలరించాయి.



వెబ్‌సైట్‌లో రాజరాజేశ్వరీదేవి



కొండపల్లి : మండలంలోని దేవుపల్లి గ్రామంలో ఉన్న రాజరాజేశ్వరిదేవికి ఆలయనిర్వాహకులు వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. చెన్నైకి చెందిన ఇన్ఫోసిస్ కంప్యూటర్ సంస్థలో పనిచేస్తున్న యండమూరి శ్రీనివాస్, అల్లూరి పవన్‌కుమార్, టి.ప్రవీన్‌కుమార్, వి.వి.ఆర్. గోపాలకృష్ణన్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.శ్రీరాజరాజేశ్వరిదేవి.ఓ.ఆర్.జి అనే ఉచిత వెబ్‌సైట్‌ను రూపొందించారు. ఈ వెబ్‌సైట్ ద్వారా భక్తులు అమ్మవారి నిత్యపూజలు, పూర్తి ఆలయ సమాచారాన్ని, ప్రత్యేక పూజల వివరా లను, భవిష్యత్ ప్రణాళికలు, దాతల వివరాలు నేరుగా వీక్షిం చవచ్చును. ఈ ఉచిత వెబ్‌సైట్‌కు రాజరాజేశ్వరిదేవి ఆలయ ప్రధాన అర్చకులు దూసి శ్రీధర్ కృషి చేశారు.

26న శ్రీసీతారామ కల్యాణం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ గోవిందరోడ్డు, వెంకటేశ్వరమెట్టపై వేంచేసియున్న శ్రీ రాంరాం మందిరం శ్రీ సీతారామాలయంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్‌స్వామి వారి మంగళా శాసనములతో శ్రీ హరేరామ సంకీర్తన భక్తబృందం వారి ఆధ్వర్యంలో రాంరాం మందిరం వ్యవస్థాపక ధర్మకర్త సుధారామయ్యమ్మ సారథ్యంలో 26వ తేదీ సోమవారం ఉదయం గం॥ 10.35 ని॥లకు లోకకల్యాణార్థం విళంబి నామ సంవత్సర శ్రీ సీతారాముల కల్యాణం ఉచిత రీతిన నిర్వహించబడును. కల్యాణంలో పాల్గొన్న భక్తులకు నారాయణ సేవ ఏర్పాటు చేయడమైనది. ఉచితరీతిన నిర్వహించే శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవములో ఎవరైనా పాల్గొన వచ్చును. 28వ తేదీ ఏకాదశి రోజున సాయంత్రం 7 గంటలకు శ్రీహరి సంకీర్తనా సేవా సంస్థ అన్నమయ్య గీతాంజలి వారిచే ఉయ్యాల సంకీర్తన నిర్వహించబడి శ్రీరామనవమి ఉత్సవాలు ముగుస్తాయి.ఉచితరీతిన నిర్వహించు శ్రీ సీతారామ కల్యాణోత్సవంలో పాల్గొనదలచిన భక్తులు 99511 73969 నందు సంప్రదించగలరు.

పోర్టును సందర్శించిన ఎన్‌డీసీ బృందం



హార్చరత్ సింగ్‌కు స్వాగతం పలుకుతున్న కృష్ణబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ 58 వ జాతీయ డిఫెన్స్ కళాశాలకు చెందిన మేజర్ జనరల్ హర్చ రత్ సింగ్,అధికారుల బృందం విశాఖపట్నం పోర్టు ట్రస్టును సందర్శించారు. పోర్టు చైర్మన్ ఎం.టి. కృష్ణబాబు ఎన్‌డీసీ బృందానికి సాదరస్వాగతం పలికారు. జాతీయ డిఫెన్స్ కళాశాల అధికారుల బృందానికి పోర్టు పనితీరును వివరిస్తూ చైర్మన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. విశాఖపట్నం పోర్టులో ఉన్న మౌలిక సదుపాయాలు ఎగుమతులు దిగుమతుల వివరాలను చైర్మన్ వివరించారు. విశాఖపట్నం పోర్టు ట్రస్టు లో వాణిజ్య అవకాశాలను గురించి అధికారులు చైర్మన్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ పిఎల్ హరనాథ, పోర్టులోని అన్ని విభాగాల అధిపతులు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



రైల్వే స్టేషన్ రోడ్డు దరి జ్ఞానాపురం వద్ద జి అప్పలరాజు అనే వ్యక్తి నుంచి రూ. 3లక్షల 63వేలు విలువ చేసే గుట్కా, ఖైనీ ప్యాకెట్లను సిటీ టాస్క్‌ఫోర్సు బృందం అధికారి ఏసీపీ తెలిపారు. - న్యూస్‌లీడర్, విశాఖపట్నం

అడవుల పరి రక్షించుకుందాం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ అడవులను కాపాడుకుందాం భవిష్యత్తు తరాలు జీవించేందుకు అవసరమైన ప్రాణవాయువును ఉత్పత్తి చేసుకుందాం అని ఎ రామకృష్ణ రాజు ప్రధాన బాధ్యులుగా ఉన్న బ్రెడ్స్ సంస్థ ప్రపంచ అడవుల రోజు సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహించింది. బుధవారం చిన్నవాల్తేరులోని అక్షర పబ్లిక్ స్కూల్ విద్యార్థులతో ప్రచార యాత్ర నిర్వహించి అనంతరం సమావేశం నిర్వహించారు.భూమి పైన మూడింతల భూభాగం అడవులతో నిండి ఉన్నది దాదాపు 1.6 బిలియన్ల ప్రజలు అడవుల పైన ఆధారపడి బ్రతుకుతున్నారు. భూ భాగం పైన అత్యంత జీవవైవిధ్యం కలిగిన ప్రదేశాలు అడవులు. ప్రపంచవ్యాప్తంగా అడవుల సంరక్షణకై గణనీయమైన చర్యలు కనుక తీసుకోకుంటే 2030 నాటికి 10 శాతం క్షీణదశకు చేరుకున్న అరణ్య భాగం మిగిలివుంటుందని కొందరు శాస్త్రవేత్తలు అంచనా వేశారు. 80 శాతం అటవీ భాగం నష్టపోవడంతోపాటు, వేలాది జీవజాతులను కూడా కోల్పోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అక్షర పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎమ్. విజయభారతి, బ్రెడ్స్ సంస్థ ప్రతినిధులు ఎస్.సత్యనారాయణ, పర్యావరణ కార్యకర్తలు జి. రమ, బి.దుర్గ, కె.రోహిణి తదితరులు పాల్గొని మాట్లాడారు.

చంద్రన్న రైతు క్షేత్రాన్ని పరిశీలించిన వ్యవసాయాధికారి

కొండపల్లి న్యూస్‌లీడర్ : మండలంలోని గొల్లపాలెం గ్రామంలో చంద్రన్న రైతు క్షేత్రాన్ని వ్యవసాయాధికారి కె.రవీంద్ర పరిశీలించారు. ఇందులో భాగంగా రైతులకు అధిక దిగుబడులను అందించేందుకు దోహదపడిన జింక్, బయోఫెర్టిలైజర్స్ వంటివి రైతులకు అధికంగా పంపిణీ చేయడం జరిగింది. చంద్రన్న రైతు క్షేత్రాలలో పండించే వారికి కాండం తొలిచే పురుగు ప్రవేశాన్ని గమనించాలని రైతులకు వ్యవసాయాధికారి రవీంద్ర సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లి రామునాయుడు, ఎంపిటిసి బోకల అప్పలనాయుడు, ఎఈఓ కృష్ణమూర్తి, సంతోష్, ఎంపిఈఓలు ప్రమీల, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం



టెక్కలి, న్యూస్‌లీడర్ టెక్కలి నియోజకవర్గం లో టెక్కలి టౌన్ పెద్ద వీధి వీధికి చెందిన ఆ పేద కుటుంబానికి చెందినటువంటి కుమారుడు జి శ్రీనివాసరావు 25 సం.. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందిన కుటుంబానికి టెక్కలి జనసేన పార్టీ కార్యకర్త కూరకుల యాదవ్ వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కోళ్ల వసంత రావు గారు.హర్ష. చింతాడ శ్రీను.గోపి.హరీష్.కిషోర్ పాల్గొన్నారు

సారీ.. పొరబాటు జరిగింది: జుకర్‌బర్గ్

వాషింగ్టన్:

కోట్లాది మంది ఖాతాదారుల వ్యక్తిగత సమాచారం దుర్వినియోగమైందంటూ ప్రముఖ సోషల్‌మీడియా వెబ్‌సైట్ ఫేస్‌బుక్‌పై గత కొన్ని రోజులుగా ఆరోపణలు వెల్లువెత్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆరోపణలపై ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ ఎట్టకేలకు స్పందించారు. యూజర్ల సమాచారాన్ని రహస్యంగా ఉంచడంలో కంపెనీ నుంచి పొరబాటు జరిగిందని జుకర్‌బర్గ్ అంగీకరించారు. అయితే తమ పొరబాటును సరిదిద్దుకుంటున్నామని తెలిపారు. భవిష్యత్‌లో ఇలాంటివి మళ్లీ జరగకుండా డెవలరపర్లు, బిజినెస్ భాగస్వాములతో కలిసి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ మేరకు తన ఫేస్‌బుక్ ఖాతాలో సుదీర్ఘ పోస్టు పెట్టారు.

'ఫేస్‌బుక్‌ను నేను ప్రారంభించాను. మా ప్లాట్‌ఫాంపై ఏం జరిగినా అందుకు నేను బాధ్యత వహించాల్సిందే. యూజర్ల డేటాను భద్రంగా ఉంచే బాధ్యత మాపై ఉంది. ఒకవేళ అలా చేయలేకపోతే మీకు సేవలందించే అర్హత కోల్పోయినట్లే. అయితే మేము కూడా పొరబాట్లు చేస్తుంటాం. ఏం జరిగిందో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. మరోసారి ఇలాంటివి జరగకుండా పొరబాటును సరిదిద్దుకుంటున్నాం. యూజర్ల వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకుంటాం. అన్ని యాప్‌లను పరిశీలిస్తాం. ఏదైనా యాప్ అనుమానాస్పదంగా కన్పిస్తే దానిపై పూర్తిస్థాయి ఆడిట్



నిర్వహిస్తాం. అంతేగాక.. ఒక వ్యక్తి మూడు నెలలుగా ఫేస్‌బుక్‌ను వినియోగించకపోతే ఆ వ్యక్తి డేటాను తెలుసుకోకుండా ఉండేలా డెవలపర్ యాక్సెస్‌ను తొలగిస్తాం. దీంతో పాటు ఫేస్‌బుక్ ఖాతాను తెరిచే సమయంలో అడిగే వివరాలను కూడా తగ్గిస్తాం. పేరు, ఈమెయిల్ ఐడీ, ప్రొఫైల్ ఫొటో మాత్రమే అడిగేలా యప్‌ను మారుస్తాం. త్వరలోనే మరిన్ని మార్పులతో మీ ముందుకు వస్తాం' అంటూ జుకర్‌బర్గ్ చెప్పుకొచ్చారు.

భారత ఎన్నికల్లో జోక్యం ఉండకుండా..

కాగా.. ఈ విషయంపై ఓ అంతర్జాతీయ మీడియాతోనూ జుకర్‌బర్గ్ మాట్లాడారు. 'జరిగిందానికి క్షమాపణలు కోరుతున్నా. యూజర్ల డేటాను రక్షించే బాధ్యత మాది. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నాం. భారత్, బ్రెజిల్ దేశాల ఎన్నికల్లో ఫేస్‌బుక్ యూజర్ల డేటా దుర్వినియోగం కాకుండా ఉండేలా చూస్తాం' అని జుకర్‌బర్గ్ చెప్పారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ కోసం పనిచేసిన కేంబ్రిడ్జ్ అనలిటికా.. ఐదు కోట్ల మంది ఫేస్‌బుక్ వినియోగదారుల సమాచారాన్ని దుర్వినియోగం చేసిందంటూ వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో గత కొన్ని రోజులుగా ఫేస్‌బుక్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. ఇప్పటికే ఈ విషయమై అమెరికాలోని శాన్‌జోస్ కోర్టులో కేసు కూడా నమోదైంది. మరోవైపు ఈ వ్యవహారం విషయంలో భారత్ కూడా ఫేస్‌బుక్‌ను గట్టిగా హెచ్చరించింది. భారత ఎన్నికల ప్రక్రియల్లో అక్రమ మార్గాల ద్వారా జోక్యం చేసుకుంటే సహించేది లేదని కేంద్ర ఐటీ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ హెచ్చరించారు. అలా జరిగితే కఠిన చర్యలు తీసుకునేందుకూ వెనుకాడబోమని.. అవసరమైతే జుకర్‌బర్గ్‌కు సమన్లు పంపుతామని స్పష్టీకరించారు. ఇలా వరుస ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో జుకర్‌బర్గ్ క్షమాపణలు తెలిపారు.

విడిపోగానే ఆరోపణలు చేస్తున్నారు: చంద్రబాబు

అమరావతి:

పోలవరం ప్రాజెక్టుపై విషయంలో భాజపా వాస్తవాలను వక్రీకరించి మాట్లా డటం చాలా దుర్మార్గమైన కుట్ర అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులపై భాజపా సభ్యులు చేస్తున్న ఆరోపణలపై శాసనసభలో ఆయన వివరణ ఇచ్చారు. జాతీయహోదా ప్రాజెక్టుల పురోగతిని వివరించారు. 'రాష్ట్రానికి పోలవరం వరం. ఈ ప్రాజెక్టుల పూర్తి చేసుకుంటే నీటి కొరత ఉండదు. 2కోట్ల ఎకరాలకు సాగునీరు ఇవ్వొచ్చు. పోలవరం ప్రాజెక్టును మంచిపేరు కోసం లాభాలు ఆశించకుండా నిర్మిస్తున్నట్లు నవయుగ సంస్థ తెలిపింది. ప్రత్యేక హోదా విషయంలో మేం వెనక్కి తగ్గలేదు. ప్రత్యేక హోదాను ఇతర రాష్ట్రాలకు ఇక ఇవ్వబోమని.. హోదాతో సమా నమైన నిధులు ప్యాకేజీ రూపంలో ఇస్తామని కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ చెప్పడంతోనే అందుకు ఒప్పుకు న్నాం. కానీ ఇప్పుడు కొన్ని రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కొనసాగిస్తున్నారు. ఏపీకి హోదా ఇవ్వడానికి 14వ ఆర్థిక సంఘం నిబంధనలు అడ్డుగా ఉన్నాయని చెప్పారు. కానీ మొన్న రాజ్యసభలో ఓ మంత్రి అలాంటి నిబంధన ఏమీ లేదని స్పష్టత ఇచ్చారు. దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి. బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగినప్పుడు తొలుత స్పందించింది తెలుగుదేశం పార్టీయే. రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడుతూనే ఉంటాం. విభజన చట్టంలోని హామీలను



నెరవేర్చమని కోరితే నాపై విమర్శలు చేస్తున్నారు. కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు చేసిన అన్యాయాన్ని సహించలేకే ఎన్డీయే కూటమి నుంచి బయటకు వచ్చేశాం. గతంలో పట్టిసీమపై ప్రశంసలు కురిపించిన భాజపా నేతలు.. ఇప్పుడు మేం వారితో విడిపోగానే విమర్శలు చేస్తున్నారు. గతంలో కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలను చూపిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసం. రాష్ట్రానికి దక్కాల్సిన ప్రయోజనాలు దక్కేవరకు ఆందోళన విరమించేది లేదు. ఏది ఏమైనా రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న 52 ప్రాజెక్టులను పూర్తిచేస్తాం, నదులను అనుసంధానం చేస్తాం. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతాం' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

ఆర్మీలో పోర్టర్ల నియామకాలు



న్యూఢిల్లీ :

భారత సైన్యంలో పాకిస్తాన్, చైనా సరిహద్దుల్లో రవాణా వ్యవస్థను మెరుగుపరిచేలా నూతన విధానానికి రక్షణ మంత్రిత్వ శాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. నెలసరి వేతనంపై పోర్టర్లను భారత సైన్యం నియమించు కునేందుకు ఈ విధానం వెసులుబాటు కల్పిస్తుంది. పోర్టర్లకు నెలకు రూ 18,000 వేతనంతో పాటు వారు పని చేసే ప్రాంతం, వాతావరణం, ప్రాణా పాయం వంటి అంశాల ప్రాతిపదికన కాంపెన్సేటరీ వేతనం, వైద్య సేవలు వంటి ఇతర సదుపాయాలను కల్పి స్తారు. గతంలో ఆర్మీలో పోర్టర్లను రోజువారీ వేతనం కింద నియమించు కునేవారు.

వారికి ఎలాంటి ఇతర సదుపాయాలూ అందుబాటులో ఉండేవి కావు. పోర్టర్లకు సరైన మౌలిక వసతులు కొరవడటంపై సుప్రీం కోర్టును ఆశ్రయించగా, పోర్టర్లకు మెరుగైన విధానాన్ని అందుబాటులోకి తేవాలని గత ఏడాది జనవరి 2న సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

రాజ్యసభ అభ్యర్థుల

సగటు ఆస్తి ఎంతంటే..



న్యూఢిల్లీ :

త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో బరిలో నిలిచిన 63 మంది అభ్యర్థుల్లో రూ 122 కోట్ల సగటు ఆస్తులతో 87 శాతం మంది కోటీశ్వరులే. 63 మంది అభ్యర్థుల్లో 55 మంది కోటీశ్వరులే (రూ కోటికి పైగా ఆస్తులు) అయినా కొద్దిమంది అత్యంత సంపన్నుల ఆస్తుల కారణంగా సగటు ఆస్తుల్లో భారీ పెరుగుదల చోటుచేసుకుందని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) విశ్లేషించింది. రాజ్యసభ అభ్యర్థుల్లో జేడీ(యూ)కు చెందిన మహేంద్ర ప్రసాద్ రూ 4,078 కోట్ల ఆస్తులతో అత్యంత సంపన్నుడిగా నిలిచారు. ఇక సమాజ్‌వాదీ పార్టీ తరపున రాజ్యసభ బరిలో ఉన్న జయాబచ్చన్ రూ 1001 కోట్ల ఆస్తులు ప్రకటించి తర్వాతి స్థానంలో ఉన్నారు. కాగా కేవలం రూ 4 లక్షల ఆస్తులతో బిజూ జనతాదళ్‌కు చెదిన అచ్యుతానంద సమనంతా నిరుపేద అభ్యర్థి కావడం గమనార్హం.

బీజేపీ అభ్యర్థి సమీర్ ఓరాన్ రూ 18 లక్షల ఆస్తులతో ఆయన తర్వాత తక్కువ ఆస్తులు కలిగిన అభ్యర్థిగా నిలిచారు. ప్రధాన పార్టీల్లో బీజేపీ తరపున పోటీలో ఉన్న 29 మందిలో 26, కాంగ్రెస్ నుంచి 11 మంది అభ్యర్థుల్లో 10, తృణమూల్ అభ్యర్థుల్లో నలుగురికి గాను ముగ్గురు, టీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు అభ్యర్థులూ , జేడీ(యూ)కు చెందిన ఇద్దరు అభ్యర్థులూ రూ కోటికి పైగా ఆస్తులను ప్రకటించారు. ఇక పార్టీలవారీగా చూస్తూ ప్రతి అభ్యర్థి సగటు నికర ఆస్తులు బీజేపీ 29 మంది అభ్యర్థుల సగటు ఆస్తి రూ 16 కోట్లు కాగా, 11 మంది కాంగ్రెస్ అభ్యర్థుల సగటు ఆస్తులు రూ 66 కోట్లు, నలుగురు తృణమూల్ అభ్యర్థుల సగటు ఆస్తులు అతి తక్కువగా రూ కోటి కావడం గమనార్హం.

మరో బ్యూటీ పార్క్

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం నుండి కూడా ఇందుకు తగ్గట్టుగా సహకారం , అవసరమైన నిధులు విడుదలవుతున్నాయి కూడా. స్మార్ట్‌సిటీగా ఎంపికైన తరువాత విశాఖ ఆర్టీసీ కాంప్లెక్సు, జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి సమీపంలోనే "సెంట్రల్ పార్క్"ను వుడా సారధ్యంలో అద్భుతంగా నిర్మించడం ద్వారా ఇటు పర్యాటకులతో పాటు, నగరవాసులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారిని ఆకట్టుకుంటున్న విషయం తెలిసిందే. అత్యాధునిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న ఈ పార్కు అందరినీ కట్టిపడేస్తోంది. అయితే ఇదే మాదిరిగా మరింత ఆకర్షించే విధంగా నగర శివారు ప్రాంతంగా వున్న ముడసర్లోవ పార్కును కూడా అభివృద్ధి చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం దృష్టిసారించింది. ఈమేరకు సెంట్రల్ పార్కు తరహాలోనే అంతకంటే మరికొద్దిగా ప్రమాణాలు పెంచి ఈ పార్కును అభివృద్ధి చేసేందుకు కార్యోన్ముకులయ్యారు. ఈమేరకు అవసరమైన ప్రతిపాదనలు సైతం పంపించడంతో ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ పార్కు అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో ఎంతో కాలంగా అభివృద్ధికి ఆమడదూరంలో వున్న ముడసర్లోవ పార్కు భవిష్యత్తులో మరో మోడల్ పార్కుగా తయారు కానుంది. సెంట్రల్ పార్కుకు ధీటుగా ఈ నిర్మాణం జరగనుంది. ఈ పార్కు 20 ఎకరాల విస్తీర్ణంలో 30 కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మించేందుకు అధికారయంత్రాంగం బృహత్తరమైన కార్యచరణను సిద్ధం చేశారు. వుడా సారధ్యంలో ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ నిర్మాణ బాధ్యతలను చేపట్టనుంది. డిజైన్ అకాడ్ ఆర్కిటెక్ట్ ఆకృతులతో ఈ పార్కు నిర్మాణం కానుంది. ఈ పార్కులో ఎన్నో విశేషాలను పర్యాటకులు ఆకర్షించేలా చూపించబోతున్నారు. పిల్లల ఆటలకు అనువైన మైదానం,ఓడ ఆకృతిలో రెస్టారెంటు, ఆహారశాలలు,ఆంఫీ థియేటర్, థీమ్ విలేజి, గ్రాండ్ సెంట్రల్ వాటర్ బాడీ, ఫారెస్ట్ బోర్డ్ వాక్, వాటర్‌పార్కు, వాటర్ స్పోర్ట్స్, ఎనిమిది ఎకరాల్లో పిక్నిక్ స్పాట్, గోల్ఫ్ క్లబ్, తెలుగు లిపి కళలతో సిగ్నేచర్ పెవిలియన్ పార్కు, సాంస్కృతిక కళా ప్రాంగణం వంటివి నిర్మించబోతున్నారు. కేవలం ఏడాదిన్నర వ్యవధిలోనే యుద్ధ ప్రాతిపదికన ఈ పార్కును అభివృద్ధి చేసేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. నిర్ణీత వ్యవధిలో ఈ పార్కు నిర్మాణం పూర్తయితే విశాఖనగరంలో మరో బ్యూటీ పార్కు ఇటు స్థానికులను, అటు పర్యాటకులను మరింతగా ఆకట్టుకోనుంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభం కానున్నాయి.

ఐదుగురు డకౌట్

ఇంగ్లండ్ 58 పరుగులకే ఆలౌట్



ఆక్లాండ్:

ఇంగ్లండ్‌తో ప్రారంభమైన డే & నైట్ టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్ సంచలనం నమోదు చేసింది. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న కివీస్.. ఇంగ్లీషు టీమ్‌ను అత్యల్ప స్కోరుకే కుప్పకూల్చింది. న్యూజిలాండ్ బౌలర్ల ధాటికి ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్ వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. ట్రెంట్ బోల్ట్, టిమ్ సౌతి.. ఇంగ్లండ్ పతనాన్ని శాసించారు.

పదునైన బంతులతో వీరిద్దరూ చెలరేగడంతో 20.4 ఓవర్లలో 58 పరుగులకే ఇంగ్లండ్ ఆలౌటైంది. ఇంగ్లండ్‌కు ఇది ఓవరాల్‌గా ఆరో అతిస్వల్ప స్కోరు కావడం గమనార్హం. ఐదుగురు బ్యాట్స్‌మెన్ పరుగులేమీ చేయకుండానే అవుటయ్యారు. జో రూట్, బెయిర్‌స్టో, స్టోక్స్, మహ్మద్ అలీ, స్టువర్ట్ బ్రాడ్ డకౌటయ్యారు. ఓవర్టన్ (33), స్టోన్‌మన్(11) టాప్ స్కోరర్లుగా నిలిచారు. బోల్ట్ 32 పరుగులిచ్చి 6 వికెట్లు నేలకూల్చాడు. సౌతి 25 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. వీరిద్దరూ మూడేసి మేడిన్ ఓవర్లు వేయడం విశేషం.

వివాదంలో మరో వజ్రాల వ్యాపారి

సూరత్:



మరో ప్రముఖ వజ్రాల వ్యాపారి వివాదంలో చిక్కుకున్నారు. గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన ప్రముఖ నగల తయారీ సంస్థ లక్ష్మీ డైమండ్ యజమాని వసంత్ గజేరాను ఓ భూ వివాదం కేసులో పోలీసులు అరెస్ట్ చేశారు. సూరత్‌లోని వెసు ప్రాంతంలోని కొంత భూమికి డాక్యుమెంట్లు ఫోర్జరీ చేశారనే ఆరోపణలతో వసంత్ గజేరాను అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఇటీవల ముంబయికి చెందిన ప్రముఖ వజ్రాల వ్యాపారులు నీరవ్ మోదీ, ఆయన మామ మెహుల్ ఛోక్సీలు పంజాబ్ నేషనల్ బ్యాంకులో భారీ మొత్తంలో మోసానికి పాల్పడి దేశం విడిచి పారిపోయిన సంగతి తెలిసిందే. వసంత్ గజేరా కాంగ్రెస్ నేత ధిరు గజేరా సోదరుడు. ధిరు 2017 డిసెంబరులో సూరత్‌లోని వరచ్ఛా రోడ్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. నగరంలోని ఉమ్రా పోలీస్ స్టేషన్ అధికారులు ఆయనను భూ వివాదం కేసులో ప్రశ్నించిన అనంతరం అరెస్ట్ చేశారు. ఈ భూ వివాదం అంశంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిందిగా అక్కడి హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఎఫ్ఐఆర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టి వసంత్ గజేరాను అరెస్ట్ చేశామని డీసీపీ విధి చౌదరి వెల్లడించారు. ఆయనపై డాక్యుమెంట్ల ఫోర్జరీ, కుట్రపూరిత నేరం తదితర కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

అదుపుతప్పిన డబుల్ డెక్కర్..

17మంది మృతి



బ్యాంకాక్ :

ఈశాన్య థాయ్‌లాండ్‌లో గురువారం ఉదయం బస్సు అదుపు తప్పి చెట్టును ఢీ కొనడంతో 17మంది మృతి చెందగా, 33మందికి పైగా గాయాలైనట్లు అధికారులు తెలిపారు. థాయ్‌లాండ్‌లోని నాఖోన్ రాట్చసిమా ప్రాంతంలో డబుల్ డెక్కర్ బస్సులో 50మంది ప్రయాణికులు సెలవు దినం కావడంతో తమ ఇళ్లకు తిరిగి వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. సహాయక చర్యల్ని చేపడుతున్నామని నాఖోన్ రాట్చసిమా ప్రాంతపు అత్యవసర సేవల విభాగం అధికారులు తెలిపారు.

జాతీయరహదారి

దిగ్బంధనం జయప్రదం

విజయనగరం:

ప్రత్యేకహోదా-విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక జాతీయరహదారిపై ఎత్తుబ్రిడ్జి కూడలి వద్ద చేపట్టిన రహదారి దిగ్బంధనం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో వైసీపి జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్, కురుపాం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, అరకు పార్లమెంటు నియోజకవర్గం ఇన్‌ఛార్జి పరీక్షిత్‌రాజు, యడ్ల రమణమూర్తి తదితరులు, సిపిఎం జిల్లా కార్యదర్శి టి. సూర్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి కామేశ్వరరావు, బుగత అశోక్, కాంగ్రెస్ నాయకులు భానుమూర్తి, ఆప్ జిల్లా అధ్యక్షులు దయానంద్, లోక్‌సత్తా జిల్లా ప్రతినిధి రాజారావు తదితరుల నాయకత్వంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు జాతీయ రహదారిని దిగ్బంధించారు.



కార్యక్రమాన్ని ఉద్దేశించి మాటాడుతున్న వైసీపీ నాయకులు

ఈ సందర్భంగా పార్వతీపురం నుంచి విజయనగరం మీదుగా విశాఖపట్నం వెళ్లే బస్సులు, విశాఖ నుంచి విజయనగరం మీదుగా పాలకొండ వైపు వెళ్లే బస్సులు, లారీలు పెద్దఎత్తున నిలిచిపోయాయి. ద్విచక్ర వాహనాలను, ఆటోలను, కారులను దారి మళ్లించినప్పటికీ ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. ఆందోళనకారులు శాంతియుతంగా కార్యక్రమం చేపట్టడం, పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం వల్ల ఎటువంటి అవాంచనీయసంఘటనలకూ తావులేకుండా కార్యక్రమం జయప్రదమైంది.

ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే : టీడీపీ ధర్నా



ధర్నాలో పాల్గొన్న టీడీపీ నాయకులు

విజయనగరం :

రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వాల్సిందేనని, అంతవరకూ పోరాటం తప్పదని విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. స్థానిక ఆర్టీసి కాంప్లెక్స్ ఎదురుగా గురువారం పెద్దఎత్తున ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా విజయనగరం జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇచ్చితీరాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా వచ్చేంతవరకూ తెలుగుదేశం పార్టీ తరపున పోరాడితీరుతామని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మహంతి చిన్నం నాయుడు మాట్లాడుతూ బిజెపి ద్వంద్వ వైఖరిని విడనాడాలని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిడిపి జిల్లా ప్రధానకార్యదర్శి ఐవిపి రాజు మాట్లాడుతూ బిజెపి కుటిలనాటకాలు ఆడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ అన్నివిధాలా అభివృద్ధి సాధించాలంటే ప్రత్యేకహోదా అవసరమన్నారు. అందుకోసం తెలుగుదేశం పార్టీ నేతృత్వంలో నిరంతరపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు బడ్డుకొండ అప్పలనాయుడు, పట్టణ టిడిపి అధ్యక్షులు డాక్టర్ వి.ఎస్. ప్రసాద్, విజయనగరం మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, జెడ్పీటీసి రమణ, ఎస్ఎన్ఎం రాజు తదితరుల నాయకత్వంలో టిడిపి శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నాయి.

టెన్నిస్ ప్లేయర్‌పై అత్యాచారం కేసు నమోదు

కోల్‌కతా:

ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు సౌమ్యజిత్ ఘోష్ పై బుధవారం అత్యాచారం కేసు నమోదైంది. తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి సౌమ్యజిత్ మోసం చేశాడని ఓ 18 ఏళ్ల యువతి స్థానిక బారాసత్ మహిళా పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.


పశ్చిమ బంగా కు చెందిన ఓ వార్తా పత్రిక కథనం ప్రకారం... సౌమ్యజిత్ (24)కు బాధితురాలితో 2014లో సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయమైంది. అది కాస్తా ప్రేమగా మారింది. దీంతో బాధితురాలు తరచూ కోల్‌కతాలోని సౌమ్యజిత్ ఇంటికి వెళ్లేది. ఇంట్లో సౌమ్యజిత్ తల్లిదండ్రులు లేని సమయంలో ఎన్నో సార్లు తన సొంతూరైన సిలిగురికి కూడా వెళ్లింది. బాధితురాలని పెళ్లి చేసుకుంటానని చెబుతూ సౌమ్యజిత్ ఆమెపై అత్యాచారం చేశాడు. ఇప్పుడు ఆమె గర్భిణి. రెండు రోజుల క్రితం బాధితురాలు సౌమ్యజిత్ ఇంటికి వెళ్లి తనని వివాహం చేసుకోవాలని కోరింది. దీనికి అతడు అంగీకరించకపోవడంతో తల్లిదండ్రుల సహాయంతో స్థానిక మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

దీనిపై బాధితురాలి తండ్రి మాట్లాడుతూ... 'రెండు రోజుల క్రితం నా కూతురు వారిద్దరికీ మధ్య ఉన్న సంబంధం గురించి చెప్పింది. ఆమె గర్భిణి అనే విషయం కూడా అప్పుడే తెలిసింది. వెంటనే సౌమ్యజిత్ ఇంటికి వెళ్లి మా కూతురుని పెళ్లిచేసుకోమని వేడుకున్నాం. ఇందుకు ఆయన ససేమిరా అన్నారు. మాకు దిక్కు తోచక ఇలా పోలీసులను ఆశ్రయించాం' అని అన్నారు. ఈ విషయంపై అదనపు ఎస్పీ అభిజిత్ బెనర్జీ మాట్లాడుతూ... 'సౌమ్యజిత్‌పై మాకు ఫిర్యాదు అందింది. దీనిపై ఇప్పటికే విచారణ ప్రారంభించాం. దీనిపై ఇప్పుడే ఏం చెప్పలేము' అని తెలిపారు. అయితే ఈ విషయంపై ఇప్పటి వరకూ సౌమ్యజిత్ నోరు విప్పలేదు. ఈయన 2012, 2016లో జరిగిన ఒలింపిక్స్‌లో పాల్గొన్నాడు. 74వ జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో టైటిల్‌ను 19 ఏళ్లకే గెలుచుకున్నాడు. ఈ టైటిల్ గెలిచిన అతి చిన్న వయస్కుడు కూడా ఇతడే.



ఏసీబీకి పట్టుబడ్డ వీఆర్వో

కశింకోట, న్యూస్‌లీడర్:



ఆదాయానికి మంచి ఆస్తులు కూడబెట్టిన ఆరోపణలపై ఇటీవలే జిల్లాకు చెందిన ఇద్దరు విలేజ్ రెవెన్యూ అధికారులు (వీఆర్వో) ఉదంతం మరవకముందే మరో వీఆర్వో ఏసీబీకి పట్టుబడ్డారు. జిల్లాలోని కశింకోట మండలం కర్నూరిపాలెం గ్రామ రెవెన్యూ అధికారి రామప్పారావు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు గురువారం ఉదయం రెడ్‌హ్యాండ్‌గా దొరికిపోయారు.వివరాల్లోకి వెళితే... విశాఖనగరంకు చెందిన ఉపాధ్యాయుడు ప్రసాద వర్మ కర్నూరిపాలెం ప్రాంతంలో రెండు నెలలు క్రితంఖాళీ స్థలాన్ని కొనుగోలు చేశారు. అయితే ఇందుకు సంబంధించి వీఆర్వో జారీ చేయాల్సిన పత్రాలు విషయంలో లంచం డిమాండ్ చేయడంతో ప్రసాదవర్మ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.దీంతో ఏసీబీ డీఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో అధికారులు , సిబ్బంది రంగంలోకి దిగారు. ఈమేరకు హెరిటేజ్ కార్యాలయానికి సమీపంలో గురువారం ఉదయం వీఆర్వో రామప్పారావుకు ప్రసాద్‌వర్మ 9 వేల రూపాయలు నగదు అందిస్తుండగా ఏసీబీ అధికారులు రంగ ప్రవేశం చేసి వీఆర్వోను పట్టుకున్నారు. ఈమేరకు ఏసీబీ అధికారులు వీఆర్వోపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడుల్లో డీఎస్పీతో పాటు సీఐ గణేష్, నాగేశ్వరరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

సందలిన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
శుక్రవారం 23-3-2018

పవన్ అనుకుంటే మహేష్ సీఎం అయ్యాడు

పవన్ కళ్యాణ్ ఇప్పుడు అంటే సినిమాలు చేయనని తెగేసి చెప్పేశాడు కానీ.. తను సినిమాలు చేస్తున్నపుడే అనేక మంచి సబ్జెక్టులను వదిలేశాడు. మహేష్ బాబు నటించిన అతడు.. పోకిరి సినిమాలు మొదట పవన్ కళ్యాణ్ కు వినిపించినవే. వచ్చే నెలలో రిలీజ్ కానున్న మహేష్ బాబు మూవీ భరత్ అనే నేను కూడా పవన్ కళ్యాణ్ కోసం రాసుకున్న కథే అనే విషయం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. సహజంగా తన స్టోరీలను తానే రాసుకునే కొరటాల శివ.. భరత్ అనే నేను విషయంలో మాత్రం ఏకంగా రూ. 1 కోటిని శ్రీహరి నానుకు చెల్లించి మరీ కథ కొనుక్కున్నాడు. ఇందుకు కారణం.. ఈ సబ్జెక్ట్ పై ఉన్న నమ్మకమే. ఈ స్టోరీని పవర్ స్టార్ కోసమే రాసుకున్నట్లు కొత్త విషయం చెబుతున్నాడు శ్రీహరి నాను. 2014లో పవన్ కళ్యాణ్ జనసేన ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత వచ్చిన ఆలోచనతోనే ఈ కథ తయారు చేశాడట.


గురుద్వారా జంక్షన్ వద్ద వికలాంగుడి నిరసన


మద్దిలపాలెం, గురుద్వార జంక్షన్‌ల వద్ద అకిలపక్షం మరియు టీడీపీ హోదా కోసం దిగ్బంధం చిత్రాలు
ఫోటోగ్రాఫర్, న్యూస్‌లీడర్



సీపీఐ నాయకుల వినూత్న ప్రదర్శన

హోదా కోసం దిగ్బంధం..


కో కో ఆడుతున్న ఐద్వా మహిళలు



గురుద్వార వద్ద టీడీపీ నాయకుల ఆందోళన



బిక్షమెత్తుతున్న వైసీపీ కార్యకర్త


కబడ్డీ ఆడుతున్న మిత్రపక్షాల మహిళలు


జనసేన కార్యకర్తల నిరసన


మద్దిలపాలెం బైఠాయించిన వైసీపీ నాయకులు


మద్దిలపాలెం వద్ద పోలీస్ పహారా


హైవే నిర్మానుష్యం


బైఠాయించిన మహిళలు


ఎక్కడికక్కడే ట్రాఫిక్‌జామ్

కార్యకర్తలే టీడీపీకి బలం

తెలుగుదేశం పార్టీ నాయకులు, స్వాతి ప్రమోటర్స్ క్రిష్ణారెడ్డి...



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : తెలుగుదేశం పార్టీ కార్యకర్తల శిక్షణా తరగతులు విజయనగరం దుతాడా గ్రామం పార్టీ కార్యాలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్నాయి, చివరి రోజాయిన ఈ రోజు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు,స్వాతీ ప్రోమోటర్స్ చైర్మన్ స్వాతీ క్రిష్ణారెడ్డి ముఖ్య అతిధిగా పలుగున్నారు, ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్రగౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి మనుమడు దేవాన్స్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పాలుగున్న కార్యకర్తలకు అభినదనలు తెలియజేస్తూ వారందరికీ పై కార్యక్రమానికి సంబంధించిన సీడీ తో పాటు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమం ఉత్తరాంధ్ర జిల్లాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల శిక్షణా తరగతుల డైరెక్టర్ కె.అప్పలనాయుడు, వారి సభ్యులు ఆధ్వర్యంలో జరిగింది.



వసతి గృహానికి 'కేసీపీ' వంటపాత్రల వితరణ

గిరిజన, దివ్యాంగుల సేవలో 'గ్లోబల్ ఎయిడ్'కు చేయూతనిస్తామని 'కేసీపీ ఫౌండేషన్' హామీ



(విశాఖపట్నం, న్యూస్‌లీడర్) : స్థానిక ఎంవీపీ కాలనీ కేంద్ర కార్యాలయ పర్యవేక్షణలో గ్లోబల్ ఎయిడ్ స్వచ్ఛంద సేవాసంస్థ గజపతి నగరంలో నిర్వహిస్తున్న గిరిజన బాలికల వసతి గృహానికి కేసీపీ ప్రాజెక్ట్స్/కేసీ పుల్లయ్య ఫౌండేషన్ సామాజిక సేవ బాధ్యతలో భాగంగా గురువారం వంటపాత్రల్ని అందజేసింది. కేసీపీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ గ్రూప్ సంస్థల వ్యవ స్థాపక ఛైర్మన్ దివంగత కేసీ పుల్లయ్య స్మారక దినం సందర్భంగా సంస్థ ప్రస్తుత ఛైర్మన్ కె. అనిల్ కుమార్, కార్యనిర్వాహక సంచాలకులు (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్) సుశీల్ కుమార్‌ల అనుమతితో సంస్థ ప్రతినిధులు రావుశ్రీ, ఫణీంద్ర గ్లోబల్ ఎయిడ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు సాయి పద్మ, కార్యదర్శి ప్రజ్ఞానంద్‌ల సమక్షంలో వసతి గృహ సిబ్బంది ,బాలికలకు ఈ వంట పాత్రల్ని అందజేశారు. గ్లోబల్ ఎయిడ్ సంస్థ భవిష్యత్తులో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో గిరిజనులు, దివ్యాంగులకోసం చేసే వివిధ సేవా కార్యక్రమాల్లో తాము చేయూత నిస్తామని కేసీపీ ప్రతినిధులు హామీ ఇచ్చారు. విజయనగరం జిల్లా మారుమూల ప్రాంతాల్లో తాము 70మంది గిరిజన, దివ్యాంగ బాలికల్ని చేరదీసి గత 10 ఏళ్లుగా నిర్వహిస్తున్న వసతి గృహం సేవల్ని గుర్తించి, అక్కడి అవసరాలకు తగినన్ని వంట పాత్రల్ని బహూకరించిన కేసీపీ సంస్థకు గ్లోబల్ ఎయిడ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సాయి పద్మ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వసతి గృహ బాలికలు, సిబ్బంది రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**